ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 19, జనవరి 2026 | 16 పేజీలు





# ప్రభుత్వాన్ని కూల్చేందుకు..
# కేసీఆర్ కుట్రలు

- ట్విట్టర్ టిల్లువి కారుకూతలు
- బీజేపి వల్లనే రాజ్యాంగానికి ప్రమాదం
- బీఆర్ఎస్ గద్దెలను కూల్చాలని పిలుపు
- 2033 వరకు మాదే అధికారం
- ఖమ్మం సభలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని ఐనప్పటికి రెండేండ్లు విజయవంతంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని 2033 వరకు తామే అధికారంలో ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్కు కంచుకోటగా ఉందని, ఆ విషయం గత మూడు ఎన్నికలలో జిల్లా ప్రజలు రుజువుచేశారని సీఎం అన్నారు. నందమూరి తారకరామారావు, వైఎస్ రాజశేఖర్రెడ్డిల స్ఫూర్తితోను తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగుదేశాన్ని రాష్ట్రంలో లేకుండా చేయాలని కుట్రలు చేసిన బిఆర్ఎస్కు ఆ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెప్పాలని, బిఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని రేవంత్ రెడ్డి పిలుపినిచ్చారు.

2వ పేజీలో...

## బిజెపి అంటే బ్రిటిష్ జనతా పార్టీ

- రాజ్యాంగాన్ని చెర పట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది
- అది ఒక పాసిస్ట్ పార్టీ
- కమ్యూనిస్టులు పేదల కోసం కొట్లాడతారు
- కలిసి పని చేద్దాం రాహుల్ ని ప్రధానిని చేద్దాం
- సిపిఐ శతాబ్ది ఉత్సవాలో సీఎం పిలుపు

ఖమ్మం జనవరి 18, ప్రభాతవార్త:

2వ పేజీలో...





15వ పేజీలో...

## మున్సిపల్ నగారా ముంగిట..
# 'హస్తం' హవా!

- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి
- ఏదులాపురంలో మారుతున్న రాజకీయం

కాంగ్రెస్ గూటికి గుర్రాలపాడు నేత
### బుర్ర మహేష్

ఖమ్మం రూరల్, ప్రభాతవార్త : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్

## రిజర్వేషన్ రూలర్ బదిలీ..
## మధిర మాజీ కౌన్సిలర్ల 'గ్రహదోషం' ఎప్పుడు తగ్గుతుంది?

2వ పేజీలో...



మధిర నియోజకవర్గం ప్రతినిధి ప్రభాతవార్త:

- వార్డు మార్పుల వలయంలో మాజీ నేతలు!!
- రాజకీయ జాతకంలో 'అమావాస్య' దశ?
- చైర్మన్ పీఠంపై మళ్లీ శాడో చైర్మన్లేనా?
- మధిర పురుష నాయకుల 'అరుదైన యోగా' ఎక్కడ?"
- ఎస్సీ అలలు.. ఓసీ తీరం !!
- మధిర నేతల రాజకీయ రాశిచక్రం తలకిందులా?"
- భట్టి విక్రమార్క దగ్గర 'సింహలగ్నం' కోసం పందెం!!
- ఆరుగురి భవితవ్యం బట్టి రాశి?
- ఎవరికి సీటు? ఎవరికి శాపం?
- మధిరలో రిజర్వేషన్ రథచక్రం..
- నాయకుల రాజకీయ 'అగమ్యగోచర' భవిష్యత్!"

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు కేసీఆర్ కుట్రలు

## (మొదటి పేజీ తరువాయి..)

2033 వరకు తామే అధికారంలో ఉంటామన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సి పరిధిలో రూ.360 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన తరువాత స్థానిక ఎంఎల్సి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగన స సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవారికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారని ఆ పథకం స్పూర్తితోనే తెలంగాణలో సన్నబియ్యం అది కూడా ఉచితం ఒక్కరికి నెలకు 6 కేజీల చొప్పున అందిస్తూ పేద ప్రజల కడుపు నింపుతున్నామన్నారు. అదేవిధంగా 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటికే రాష్ట్రంలో కాలిపోతున్న మోటారు. ఉచిత విద్యుత్తో పాటు 13 వందల ఓట్ల రైతు బకాయిలను వైఎస్ఆర్ రద్దు చేశారన్నారు. ఆ పథకాన్ని స్పూర్తిగా తీసుకోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాం గంటల ఉచిత విద్యుత్ ను అందిస్తున్నామని, ప్రతి పేద వారి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్తు ఉచితంగా 52 లక్షల కుటుంబాలకు అందిస్తున్నామని, 30 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామన్నారు. దీనికి తోడు వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఇండ్లులేని ప్రతి పేదవారికి ఉచితంగా ఇండ్లు నిర్మించారన్నారు. ఆ నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఇండ్లు వైఎస్ఆర్ నిర్మాంచారని అన్నారు.ఆ తరువాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఏ ఒక్కరికైనా ఇచ్చారా అని రేవంత్ ప్రశ్నించారు. ఆ పథకాన్ని కొనసాగించే క్రమంలోనే తమ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేసీఆర్ రద్దు చేసిన గృహానిర్మాణ శాఖను పునరుద్ధరించామన్నారు. గత బిఆర్ఎస్ పేదవాడిపై కుట్రజేసిందన్నారు. పేదోళ్లకు ఇల్లు ఉండొద్దని కుట్రతో పేదవాడు అడుక్కొని వారి మోచేతి నీరు తాగేలా ఉండాలని టిఆర్ఎస్ ఉద్దేశం అని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి నియోజకవర్గానికి 1500 ఇండ్ల చొప్పున మంజూరు చేశామని ప్రతి ఇంటికి రూ.5 లక్షలు అందిస్తున్నామన్నారు. రెండో ధపా ఈ ఏప్రిల్ తరువాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, గ్రామాలతో పాటు పట్టణాలలో ఉండే పేదవారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ పథకాన్ని ఖమ్మం జిల్లాలోనే భద్రాద్రి రాముడు సాక్షిగా ప్రారంభించామన్నారు.గృహా ప్రవేశాలు కూడా ఖమ్మం జిల్లాలోనే చేపట్టామన్నారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యాన్న అందించే పథకాన్ని కూడా ఖమ్మం జిల్లాలోనే ప్రారంభించామని సన్నబియ్యంతో వండిన అన్నాన్ని తాను ఒక గిరిజనుడి ఇంట్లో భోజనం చేసి ప్రారంభించానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ 10 ఏండ్ల ప్రభుత్వ హాయంలో 20 లక్షల కోట్లు రాబడి వస్తే ఏడాదికి 2 లక్షల ఇండ్లు నిర్మించినా 20 లక్షల ఇండ్లు పూర్తయ్యేయనని కాకపోతే ఆ 20 లక్షల కోట్లు ఎక్కడికి వెల్లాయని ఆయన ప్రశ్నించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరిన విధంగా మున్నేరు ప్రాజెక్టుకు లిఫ్టు పెట్టి ఆ నియోజకవర్గంలోని మూడు మండలాలలకు నీళ్ల అందిస్తామని, ఈ విషయంలో మంత్రులు పొంగులేటి, ఉత్తమ్లు వెంటనే నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరగాలంటే, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కావాలన్నా, సన్నబియ్యంతో భోజనం చేయాలన్నా, ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలన్నా, రైతు రుణమాఫీ జరగాలన్నా కాంగ్రెస్ గెలువాలని అన్నారు. వరికి బోనస్ రూ.500 ఇచ్చామని, రెండేండ్లలో 70 వేల ఉద్యో నియమక పత్రాలు అందించామని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలు కలించామన్నారు. ఇవన్నీ రావాలంటే ఉన్సిపాలిటీలలో కాంగ్రెస్ను గెలిపంచాలని రేవంత్ రెడ్డి పిలుపినిచ్చారు.

"పాముకు కోరల్లో విషం..

### విపక్షానికి ఒంటి నిండా విషమే!

### మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి

### మంత్రి పొంగులేటి

పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వలపై నిత్యం విషం కక్కుతున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం. సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుక కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు. అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. సెమీ ఫైనల్స్ అ కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 63 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండంమని, ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ.162.54 కోట్లతో నిర్మించే మున్నేరు పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేపట్టామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన మున్నేరు పాలేరు లింకు, ఎడ్యుకేషన్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, హెల్త్ కు సంబంధించి కూసుమంచిలో వంద సడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా అవసరమైన పరిశ్రమలను కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొని రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లాకు పరిశ్రమల పార్కు ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు.

### 120 కోట్ల విద్యుత్ ఆదా

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రతి సంవత్సరం 50 నుంచి 80 టీఎంసీల మున్నేరు నది జలాలు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు., ముల్కనూర్ గ్రామం వద్ద చెక్ డ్యాం నుంచి 9.8 కిలో మీటర్ల గ్రావీటి కాల్వ ద్వారా మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులకు ప్రభుత్వం 162 కోట్లతో చేపట్టామని, ఈ ప్రాజెక్టు ద్వారా 2 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తి, లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించాలనేదే తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ఎత్తిపోతల పథకం సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిందని, కాల్వల నిర్మాణానికి భసేకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కృష్ణ జలాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్ 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం గోదావరి జలాలను వినియోగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అంటే బ్రిటిష్ జనతా పార్టీ

**ఖమ్మం జనవరి 18, ప్రభాతవార్త:**

బిజెపి అంటే బ్రిటిష్ జనతా పార్టీ అనిరాజ్యాంగాన్ని చెర పట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని, ప్రజలకు పని చూపించకుండా ఆదాని, అంబానీలకు ఈ దేశాన్ని ప్రధాని మోడీ దోచిపెడుతున్నాడని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. బిజెపి అది ఒక పాసిస్ట్ పార్టీ అని, హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాల పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, దేశంలో నిరుపేదలకు పట్టదు అన్నం పెట్టలేక ఉపాధి హామీ పనులు చూపలేక ఉన్న పథకాన్ని రద్దు చేశాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.పేదల హక్కుల పోరాటాల్లో ప్రాణాలు కోల్పోతామే కానీ ఎర్ర జెండా వదలమని ప్రకటించిన కామ్రేడ్లకు వందనం అని,రైతులు, రైతు కూలీలు, హరిజనులు, గిరిజనులు కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారు.దున్నే వాడిదే భూమి అని కమ్యూనిస్టులు పిలుపునిస్తే దానిని అమల్లోకి తెచ్చింది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావు అన్నారు.రైతులు ధర నిర్ణయించలేనప్పుడు కనీస మద్దతు ధర కోసం కమ్యూనిస్టులు పోరాడారని,4 వేల అమర వీరుల త్యాగాలతో హైదరాబాద్ రాష్ట్రం నిజాం నుంచి విముక్తి అయిందని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, శేషగిరి రావు వంటి వారెందరో నాడు పోరాటం చేశారని, కమ్యూనిస్టులు చేసే పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు అవటం ఆనాటి నుంచి నేటి వరకు కొనసాగుతూనే ఉందని అన్నారు.కాంగ్రెస్.. కమ్యూనిస్టులు కలిసి ఉపాధి హామీ పథకం తెస్తే బీజేపీ ప్రభుత్వం దానిని రద్దు చేసిందని,ఉపాధి హామీ రద్దుతో అగ్గువకో సగ్గువకో అదానీ అంబానీలకు కూలీలు దొరికే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.బ్రిటీషర్ల కు వ్యతిరేఖంగా నాడు పోరాటం చేశాం పేదల హక్కులు కొల్లగొట్టడానికి, రాజ్యాంగం మార్చడానికి 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరుతున్నారని,పేదల ఓటు హక్కు రద్దు చేసేందుకు సార్ తీసుకొస్తున్నారని విమర్శించారు. ఓటు హక్కు లేకపోతే రేషన్ కార్డు, ఇల్లు, పింఛన్ పోతుంది. అందుకే కాంగ్రెస్, కమ్యూనిస్ట్ తేడా లేకుండా మోదీకి వ్యతిరేకంగా దండు కట్టాలి. ఆ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.నేటి ఈ ప్రభుత్వంలో మీ శ్రమ ఉంది అని, నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి వచ్చినా బీజేపీ ఒక్క సీటు రాలేదని, తులసీ వనం లో గంజాయి మొక్కకు చోటు లేదు.. ఖమ్మం జిల్లాలో బీజేపీకి చోటు లేదన్నారు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి ఒక సర్పంచులు కూడా లేదని భవిష్యత్తులో కూడా ఉండాలని అందుకో కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ కలిసి పోరాడితే ఈ పాసిస్ట్ పార్టీ పతనం కావడం ఖాయం అన్నారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ కలిసి పనిచేసి భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుందామని అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి రాజా, రాష్ట్ర కార్యదర్శి కూనమినేని సాంబశివరావు, 40 దేశాలకు చెందిన ప్రతినిధులు, జాతీయ నాయకులు పలు రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ రూలర్ బదిలీ.. మధిర మాజీ కౌన్సిలర్ల 'గ్రహదోషం' ఎప్పుడు తగ్గుతుంది?

మధిర మున్సిపాలిటీ రిజర్వేషన్ల ప్రకటనతో మాజీ కౌన్సిలర్ల రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారిపోయింది. గత ఎన్నికల్లో శీది వార్డులుగా ఉన్న 1,4,7,11,12,21లకు చేయి వేస్తూ పనిచేసిన నేతలు, ఇప్పుడు వార్డులలో అకస్మాత్తుగా చోటుచేసుకున్న మార్పులతో కంగారు పడుతున్నారు.చైర్మన్గా ఐదేళ్ల సేవలందించిన మొండితోక లత కి 4వ వార్డు వీది మహిళకు కేటాయించడంతో అక్కడ పోటీ చేసే అవకాశం కోల్పోయారు. అదే విధంగా 5వ వార్డులో సేవలందించిన వైస్ చైర్మన్ శీలం విద్యాలతకు ఇదే పరిస్థితి.కాలనీ వార్డులు అయిన 11,12 ఎప్పుడూ శీదిలకు వరించేవి. కానీ వీది జనాభా లేని ప్రాంతాల్లో వీది రిజర్వు రావడంతో మాజీ చైర్మన్ మొండితోక సుధాకర్ దంపతుల రాజకీయ గ్రహాలు తారుమారయ్యాయి. ఈ మార్పులు మధిరలో రాజకీయ పటాన్ని పూర్తిగా మార్చివేశాయి. మాజీ నేతలు!!రాజకీయ జాతకంలో 'అమావాస్య' ద?"మధిర మున్సిపాలిటీ తాజా రిజర్వేషన్లు కొందరు మాజీ కౌన్సిలర్లకు రాజకీయం 'అమావాస్య దశ'లోకి ప్రవేశించినట్టయ్యింది. ఎన్నో సంవత్సరాలుగా శీది వార్డులుగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు వీది రిజర్వు రావడంతో వార్డులు చేతులమీది సబ్బులా జారిపోతున్నాయి.9,10 వార్డుల్లో శీది ఓటర్లు లేరు కానీ అవి శీది జనరల్గా మారడం, తీది ప్రాంతంలో వీది రిజర్వు రావడం.. ఇలా రిజర్వేషన్ నక్షత్రాలు గందరగోళం సృష్టించడంతో, గత ఎన్నికల్లో గెలిచిన నేతలందరూ 'ఇక ఏం చేయాలి?' అన్న స్థితిలో ఉన్నారు. 2014 తర్వాత మధిర మున్సిపాలిటీ చైర్మన్ పీఠం మహిళలకే వరంగా మారింది. తాజా రిజర్వేషన్ల ప్రకారం కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది. దీంతో పురుష నాయకుల రాజకీయ ఆశలు అడ్డుగోడను ఢీకొన్నట్లయ్యాయి.కౌన్సిలర్లు, చైర్మన్ పదవులలో ప్రభావం చూపాలని ఎదురుచూసిన పురుష నాయకులు, ఈసారి కూడా"అందని ద్రాక్షే పుల్ల" అన్న పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మహిళ చైర్మన్ అయితే నిర్ణయాలు 'శాడో చైర్మన్ల' చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని కొందరు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మహిళ నాయకత్వం బాగానే ఉన్నా.. అసలు నిర్ణయాధికారం ఎవరిదన్న దానిపై చర్చ చెలరేగుతోంది.శీది అలలు వీది తీరం.. మధిర నేతల రాజకీయ రాశిచక్రం తలకిందులా?"మధిరలో రిజర్వేషన్ బలాబలాలు ఈసారి పూర్తిగా తారుమారు అయ్యాయి. శీది కాలనీగా పేరుగాంచిన 11,12 వార్డులు ఎప్పటి కప్పుడూ అదే సామాజిక వర్గానికి రిజర్వు అవుతుండేవి. కానీ ఇప్పుడు వీది లేదా తీది వార్డుల్లో మార్పులు రావడం చాలామందికి షాక్ ఇచ్చింది. మాజీ చైర్మన్ మొండితోక సుధాకర్ దంపతుల వార్డు 13 కూడా తీది కు వెళ్లడంతో, వారి రాజకీయ మ్యాప్ ఒక్కసారిగా చెదిరిపోయింది. సామాజిక వర్గాల ఆధారంగా పటిష్టమైన రూటింగ్ ఉన్న మధిరలో ఈ రిజర్వేషన్లు నాయకుల రాజకీయ రాశిచక్రాన్ని తలకిందులు చేశాయని చెప్పాలి.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరిన ఆరుగురు మాజీ కౌన్సిలర్ల భవితవ్యం కూడా ఇప్పుడు రిజర్వేషన్ల వెంటాడుతోంది.వారిలో మాధవి మళ్లీ తీళీళీ వైపు వెళ్లడంతో, కాంగ్రెస్ పందెంలో మిగిలింది ఐదుగురే.ఇప్పుడు ఈ ఐదుగురు నేతలు భట్టి విక్రమార్క కళ్లలో పడేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.కాంగ్రెస్ ఇచ్చే కౌన్సిలర్ టికెట్లు.. వాస్తవంగా ఎవరికి లభిస్తాయి?ఎవరికి 'అసలైన సింహలగ్నం'?ఇది మధిర రాజకీయాల్లో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఎవరికి సీటు? ఎవరికి శాపం? మధిర మున్సిపాలిటీ రిజర్వేషన్ చక్రం ఈసారి పూర్తిగా ఊహించని రీతిలో తిరిగింది. ఎన్నో సంవత్సరాలుగా ఒకే రకం సామాజిక వర్గానికి వచ్చిన వార్డులు అకస్మాత్తుగా మలుపులు తిరగడంతో నాయకుల రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరమైపోయింది. మహిళలకు కురిసిన చైర్మన్ అదృష్టం మరోసారి కొనసాగనుండటంతో పురుష నేతల అవకాశాలు 'నిమిషాల్లో ధూళి' అయ్యాయి.పోటీ చేయదగిన వార్డులు లేకపోవడం, సామాజిక వర్గ మ్యాపింగ్ పూర్తిగా మారిపోవడంతో, ఎన్నో సంవత్సరాలుగా కట్టుకున్న రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా కూలిపోయాయి.ఏ నేత ఎటు వెళ్లాలి?ఏ పార్టీ ఎవరిని నమ్మాలి?మధిరలో ఈ ప్రశ్నలకే ఇప్పుడు జవాబు లేదు

# బస్తీ దవాఖానాలకు ఆదివారం సెలవు..

### నిబంధనలు తుంగలో తొక్కడమే లక్ష్యమా?

### తాళం వేసిన దవాఖానాల ముందు రోగుల పడిగాపులు!

**ఇల్లందు, ప్రభాతవార్త:**

ప్రభుత్వం పేదవాడి గడప వద్దకే వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన ఖిబస్తీ దవాఖానాలుఖి ఇప్పుడు కేవలం బోర్డులకే పరిమితమవుతున్నాయి. నిబంధనల ప్రకారం ఆదివారం కూడా సేవలు అందించాల్సిన ఈ కేంద్రాలు, క్షేత్రస్థాయిలో మాత్రం తాళాలతో దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో సామాన్య ప్రజలు వైద్యం అందక విలవిల్లాడుతున్నారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి? వాస్తవం ఏం జరుగుతోంది?ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఆదివారాల్లో కూడా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్తీ దవాఖానాలు తెరిచి ఉండాలి. కానీ, ఇల్లందు పరిసరాల్లోని దవాఖానాలు ఆదివారం సూర్యు డు ఉదయించినా తాళాలు మాత్రం తీయడం లేదు.

### పేదలకు శాపం..

రోజువారీ కూలీ పనులకు వెళ్లే పేదలు తమకున్న అనారోగ్య సమస్యల కోసం సెలవు రోజైన ఆదివారం నాడు దవాఖానాకు వస్తే, వారికి మూసి ఉన్న తలుపులే స్వాగతం



పలుకుతున్నాయి.ఇక్కడ వైద్యం అందకపోవడంతో, గత్యంతరం లేక ప్రైవేట్ క్లినిక్లకు వెళ్లే స్తోమత లేక, దూరంగా ఉన్న జిల్లా ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఇది రోగులపై అటు ఆర్థికంగా, ఇటు శారీరకంగా భారాన్ని పెంచుతోంది. "ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం కాదు, ముందు ఈ తాళాలు తీయించాలి. ఆదివారం జ్వరం వస్తే మేం ఎక్కడికి పోవాలి? ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లేస్తోమత మాకు ఎక్కడిది?"ఒక బాధితుడి ఆవేదన.

### పర్యవేక్షణ కరువు..

అధికారుల ఉదాసీనజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే సిబ్బంది ఇంతలా బరితెగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. "పరిశీలిస్తాం" అనే రొటీన్ సమాధానాలు తప్ప, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజల డిమాండ్లు బస్తీ దవాఖానాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరును ఆదివారాల్లో కూడా తప్పనిసరి చేయాలి. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఈ తాళాల సంస్కృతిఖికి స్వస్తి పలకాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్తీ దవాఖానాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇల్లందు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉద్యమకారులకు ప్రభుత్వం సహకరించాలి

*కారేపల్లి జనవరి 18 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం సహకరించాలని బి ఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు చందు నాయక్



అన్నారు. మండల పరిధిలోనిపేరుపల్లి గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రషీద్ ఖాన్ ను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నోవయ్య ప్రయాసల కు గురైన పలు ఉద్యమకార కుటుంబాలు నేడు ఎన్నో ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. పలువురు కుటుంబ పోషణ భారంగా మారడంతో పాటు అనారోగ్య పరిస్థితులకు గురై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ప్రభుత్వం ఆ కుటుంబాలను విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాధిత కుటుంబాలకు వర్తింపచేయాలని కోరారు.

## చల్ల రాములు మృతి తీరని లోటు

### జిల్లా అధ్యక్షులు రాయల రమణ, మండల అధ్యక్షులు రాయల వీరన్న

*కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు చల్ల వీరన్న తండ్రి చల్ల రాములు దశదిన కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణ,మండల అధ్యక్షులు రాయల వీరన్న ఆదివారం పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రాములు మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.రాములు ఆశయ సాధన కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బండారి ఎల్లయ్య,రాజు,బండి ఎల్లయ్య, శ్రీనివాసరావు,రాంబాబు,డి.కృష్ణయ్య, శ్రీరాములు,పాపయ్య వారి కుమారులు చల్లా వీరన్న,రాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ సూచించిన మ్యాప్ ద్వారానే వాహనాలలో వెళ్లేవారు తమ తమ ప్రాంతాలకు వెళ్లాలి : ఎస్ఐ సంధ్య.

### ఖమ్మం వెళ్లడానికి భారీ వాహనాలకు అనుమతి లేదు.

### వాహనాలను పరిశీలించి పంపుతున్న ఎస్ఐ సంధ్య.

*ఏన్కూరు,జనవరి 18, ప్రభాతవార్త :*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో పర్యటన నేపథ్యంలో..అదే విధంగా సీపీఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల ము గింపు బహిరంగ సభ ఉన్నది.అందువలన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొత్తగూడెం నుంచి ఏన్కూరు మీదుగా ఖమ్మం



వైపు వెళ్లే భారీ వాహనాలకు అనుమమతి లేదని..పోలీస్ శాఖ వారు సూచించిన మ్యాప్ ద్వారా వాహనా లలో వెళ్లేవారు తమ తమ ప్రాంతాలకు వెళ్లాలని ఏన్కూరు ఎస్ఐ నారబో యిన సంధ్య అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని పోలీస్ స్టేషన్ దగ్గ ర వాహనాను ఆపి తనిఖీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భముగా నారబోయిన సంధ్య మాట్లాడుతూ..వాహన ప్రయాణికులు ట్రాఫిక్ ఆంక్షలు.. దారి మళ్లింపును దృష్టిలో పెట్టుకొని పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణించి తమ గమ్య స్థానానికి చేరుకోవాల్సిందిగా ఆమె సూ చించారు.ఖమ్మం నగరంలో జరిగే సీపీఐ పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉ త్సవాలకు బహిరంగ సభ నిర్వహించచున్నా సందర్భంలో భాగంగా.. ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని..జిల్లా పోలీసు ఉన్నతాధికారుల మేరకు..భారీ వాహనాలలో రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ రహదారిపై అనుమతించే పరిస్థితి లేదని..తెలియక భారీ వాహనా లతో వచ్చే వాహనాలను ఆపుకోవాలని ఆమె సూచించారు.

## తెలుగు క్యాతిని ప్రపంచానికి చాటిన మహాధీరుడు ఎన్టీఆర్..

### కొణిజర్ల మండలం లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..

### పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించిన మండల అధ్యక్షులు తాతా సుధాకర్

*కొణిజర్ల జనవరి 18 ప్రభాత వార్త:*

తెలుగు ప్రజల ఆత్మ గౌరవక్యాతిని ప్రపంచానికి చాటున మహాధీరుడు, తెలుగుదేశం పార్టీ శిల్పి, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొణిజర్ల మండల టీడీపీ అధ్యక్షులు తాతా సుధాకర్ అన్నారు.ఆదివారం స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని, మండల కేంద్రం కొనిజర్ల,తీగల బంజర,చిన్న మునగాల, పెద్ద మున గాల,రెడ్డి గూడెం,పెద్దగోపతి అనంతారం,అమ్మపాలెం, తీగలబంజర,తనికెళ్ల తదితర గ్రామాల్లో స్థానిక టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు తాతా సుధాకర్, పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం, పండ్లు పంచి ఎన్టీఆర్ సేవా భావాన్ని చాటినారు.తాత సుధాకర్ రావు మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవం అనే నినాదంతో, తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రపాలనలో అనేక సంస్కరణలు చేసి తెలుగు జాతిని ప్రపంచానికి చాటిన అపర మహా ధీరుడు ఎన్టీఆర్ దే తెలుగు ఘనత అని, పేదల కోసం కిలో బియ్యం రెండు రూపాయలకి, ఇల్లు,రోడ్లు, విద్యా, వైద్యానికి సంబందించిన మోలిక వసతుల కల్పనకు విశేష కృషి చేసినారని, వారి వర్ధంతి జరుపుకోవడం సంతోషంగా ఉందని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో, ఎస్ కే సైదులు, శ్రీనివాసరావు, పెద్దగోపతి సర్పంచ్ సునీత,రచ్చ సత్యం పెద్దగోపతి పెద్దగోపతి మాజీ సర్పంచ్ దానేలు, చింతనిప్పు నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.








## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి...

*అశ్వాపురం,ప్రభాతవార్త, జనవరి 18*

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. అశ్వాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మల చెరువు పంచాయతీలోని కురువపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన కొంద్రు శ్రీరాములు (42) అనే వ్యక్తి శనివారం రాత్రి సమీపంలోని తుమ్మలచెరువుకు చాపలు పట్టేందుకు వెళ్ళాడు. ఆదివారం ఉదయానికి కూడా ఇంటికి రాకపోవడంతో బంధువులు అతని ఆచూకీ వెతుక్కుంటూ చెరువుకు వెళ్లారు. అక్కడ బండి, చెప్పులు కనపడడంతో ఆందోళన చెందినవారు చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య కోంద్రు చిన్నక్క ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రామ్ రెడ్డి చరణ్ రెడ్డి

*కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుము ల రేవంత్ రెడ్డిని కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకం గా కలిశారు.ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డిని పాలేరు సభలో కలిశారు.ఈ సందర్భంగా చిరు నవ్వుతో చరణ్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డిపలకరి ంచారు. ఇరువురు కరచాలనం కూడా చేసుకున్నారు.తద్వారా ఆత్మీయత ను చాటుకున్నారు.

## అభివృద్ధిలో కమ్యూనిస్టులు భాగస్వామ్యం అవసరం

### మాదారం సిపిఐ పార్టీకి అండగా ఉంటాకాంగ్రెస్ నేత మాదారం సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్

*కారేపల్లి జనవరి 18 ప్రభాతవార్త*

అభివృద్ధిలో మినిస్టర్ల భాగస్వామ్యం అవసరమని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు...ఖమ్మంలో జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాదారం గ్రామం శాఖనుండి వందల కార్యకర్తలు అభిమానులు ఆదివారం తరలి వెళ్లారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రక్షణలో కమ్యూనిస్టుల భాగస్వామ్యం చాలా అవసరం అనిరాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భవితరాలకు మార్గదర్శకం అయ్యేవిధంగా నేతల చరిత్ర వారి వారి జీవితంలో జరిగిన ప్రతి విషయాన్ని భవితరాలకు అందించే విధంగా ప్రతి ఒక్క యువత కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారుఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పాపిని సత్యనారాయణ సహదేవ్ పోతనబోయిన రవిఎస్కే జానీ రామారావు బట్టు లింగయ్య దుప్పటి గోవిందు అజ్మీర బాలాజీభారతి సోమల తదితరులు పాల్గొన్నారు



# ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

## ప్రజల మనసుల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్

## పంచాయితీ పాలకవర్గం పాత్రికేయుల కు సన్మానం

## కారేపల్లి లో ఘనంగా వర్ధంతి వేడుకలు

కారేపల్లి, జనవరి18 ప్రభాతవార్త



తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి మండల టిడిపి అధ్యక్షులు మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం సింగరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కారేపల్లి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచి వీర ప్రతాప్ టోనీ ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్య లక్ష్మి వార్డు సభ్యుల ను పాత్రికేయులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండెపూడి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ టోనీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండేపూడి మాట్లాడుతూ కారేపల్లి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గతంలో గ్రామపంచాయతీ ప్రధాన వీధుల్లో డివైడర్ లపై చెట్లను నాటి పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చామని దానికి అనుగుణంగా ప్రస్తుత పాలకవర్గం పచ్చదనం పరిశుభ్రత ఉండేలా చూడాలని సూచించారు. రాజకీయాలకతీతంగా ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహిస్తున్నామని అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవమే నినాదంగా పార్టీని స్థాపించి పాలనాపరమైన నిర్ణయాలలో కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఎన్టీఆర్ రాజకీయాలలో తనదైన ముద్రవేశారన్నారు. నేటికీ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే గ్రామస్థాయిలో అమలవుతున్నాయంటే వాటి ప్రభావం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రంగం ఏదైనా తన ప్రత్యేకతను చాటి చెబుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న రాజకీయ నాయకులలో ఎప్పటికీ మొదటి స్థానం ఎన్టీఆర్ దే అని అన్నారు. నేడు ఎన్టీఆర్ మరణించి 30సంవత్సరాలు పూర్తవుతున్నా నాటి నుండి నేటి వరకు వర్ధంతి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయంటే ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ, ఆయనపై ఉన్న అభిమానంతోనే సాధ్యమైందన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు నిస్వార్థంగా సేవే పరమావధిగా పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని, ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదని ఆదిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కాగా వర్ధంతి సంస్మరణ సభలో కాంగ్రెస్ సిపిఎం నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు దుగ్గినపూడి కొండలరావు, చిర్రా భద్రయ్య చిన్ని శ్రీనివాసరావు, జిల్లాయూత్ నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు మాజీ ఉపసర్పంచ్ ఎలగందుల మధు వెంకటేశ్వర్లు ఆళ్ల సత్యనారాయణ పెద్దమ్మ సత్యం దిక్కు ముఖర్జీ కోయ శేషయ్య నాగళ్ళ నాగేశ్వరరావు ఎస్ కే బందెల్లి కాసాని లక్ష్మీనారాయణ కంచి సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్టీఆర్

కారేపల్లి జనవరి 18 ప్రభాతవార్త





తెలుగు ప్రజల జనహృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్టీఆర్ అని పలువురు నాయకులు కొనియాడారు. సింగరేణి మండలం మాదారం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి పార్టీ జెండాను తన్నీరు రామయ్య ఎగరవేశారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ మాట్లాడుతూ .ఎన్టీఆర్ సినీ పరిశ్రమలో రారాజుగా వెలుగొంది అలాగే రాజకీయాల్లోనూ ఎదురులేని మనిషిగా నిలబడిన వ్యక్తి అని కొనియాడారు ఉమ్మడి రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మదిలో నిలిచిపోయాడని అన్నారు.1982లో పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించారన్నారు.. యావత్ భారత దేశంలో తెలుగువారు ఉన్నంతకాలం నందమూరి తారక రామారావు మరవడం అనేది చాలా కష్టమన్నారు. ఎల్లప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి ఎన్టీఆర్ అని అదేవిధంగా ఆయన తీసుకొచ్చిన పథకాలే దేశం అంతటా ఈరోజుకి ఉండటం ఆ పథకాలనే ఇప్పటికీ అమలు చేయడం అనేది గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాగే ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు ఈ. కార్యక్రమంలో మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర్ ఉమా నరేష్ నాయక్ కిలారి వెంకటేశ్వర్లు కోయ శేషయ్య నాగళ్ళ నాగేశ్వరరావు ఎస్.కె బందెల్లి గుర్రం నరసయ్య పాపినేని నాగేశ్వరరావు భాగం వెంకట అప్పారావు టి రామ్మూర్తి కాసాని లక్ష్మీనారాయణ కొల్లి వీరయ్య మంకెన్ని చిన్న సైదులు పెద్ద సైదులు తన్నీరు వెంకన్నఎస్ నాగేశ్వరరావు కాపా ప్రసాద్ బట్టు సంగయ్య బట్టు నరసయ్య ఉప సర్పంచ్ బి మంగ పంచాయతీ వార్డు సభ్యులు శారద రజిని భారతి బాలాజీ సిపిఐ సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు జాతి కీర్తిని యావత్తు ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి ఎన్.టీ రామారావు.

## ఏన్కూరు లో ఎన్.టీ.రామారావు వర్ధంతి వేడుకలు.

ఏన్కూరు,జనవరి 18, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు..మాజీ ముఖ్యమంత్రి తెలుగు జాతీ కీర్తిని యావత్తు ప్రపంచానికి తెలియజేసిన మహానీయుడని మహోన్నత వ్యక్తి..వి శ్వ విఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామా రావు అని మండల మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి కొనియాడారు.నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను మండలంలోని అన్నిగ్రామాలలో నాయకులు..కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైనఏన్కూ రులోని కళా తల్లి ముద్దుబిడ్డ రాజకీయ దురంధరుడు తెలుగుదేశం పార్టీ వ్య వస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యం లో ప్రధాన సెంటర్లో ఉన్న ఎన్.టీ.రామారావు కౌంస్య విగ్రహానికి..చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు..కార్యకర్తలు..పూలమాలలు వేసి ఘనంగా ని వాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆరెం వరలక్ష్మి మాట్లాడుతూ..ప్రజల గుండెల్లో నుంచి పుట్టిన మహా నాయకుడు ఆయన..బడుగు బలహీన వర్గా లకు పెద్ద దిక్కు ఆయన..తెలుగు నేల నుంచి ఉద్భవించిన మట్టి మనిషి ఆ యన..ఆయనే నందమూరి తారక రామారావు అని..తెలుగుజాతి ఉన్నంత కాలం మర్చిపోలేని మహోన్నత నేత స్వర్గీయ ఎన్.టీ రామారావు అని ఆమె అన్నారు.సంక్షేమ పథకాలకు ఆద్యుడై పేద జీవులకు కూడు..గుడ్డ అందించి న మానవత్వ పరిమళాలు వెద జల్లిన రాజకీయ నేత ఎన్.టీ.రామారావు అ ని ఆమె అన్నారు.సామాజిక స్పృహ కలిగిన యువతను రాజకీయాల్లోకి తీ సు కువచ్చి నిజాయితీ పరులైన నాయకులుగా తీర్చి దిద్దిన ఘనత ఎన్.టీ. రామారావుకే దక్కుతుందని ఆమె అన్నారు.నటనలోనూ..రాజకీయాలలోను తనదైన శైలిలో ప్రజల మన్నలు పొందారని ఆమె అన్నారు.రాష్ట్రంలో పేదల కు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి..ప్రజల గుండెల్లో ఎన్.టీ రామారా వు చిరస్మరణీయుడుగా నిలిచిపోయారని ఆమె కొనియాడారు.అదే విధంగా వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య..మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ మాట్లాడుతూ...భువిపై తెలుగు జాతి ఉన్నంత వ రకు..ప్రపంచంలో తెలుగు మాట వినిపించిన అంతవరకు నందమూరి తారక రామారావు అనే పేరు ప్రతి ధ్వనిస్తూనే ఉంటుందని..తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక..ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పోయిన మహా నాయకుడు ది వంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని వారు కొ నియాడారు.తెలుగుదేశం పార్టీని స్థాపించిన తక్కువ కాలంలోనే అధికారంలో కి వచ్చి..ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లు అమలు చేసిన చరిత్ర స్వర్గీయ ఎన్.టీ రామారావుదని పేర్కొన్నారు.సీని రంగములో కూడా రారాజుగా వెలుగొందారని..అందుకనే ఆయనను తెలుగు ప్రజలు ఆరాధ్య దైవంగా ఇప్పటికి భావిస్తున్నారని వారు అన్నారు.తెలుగువా రి ఆరాధ్య దైవం..ఎన్.టీ.రామారావు అని..రాజకీయ చైతన్యము తీసుకొచ్చి న మహానీయుడని..ఎన్.టీ రామారావు పథకాలనే అందరూ ఆలంబిస్తున్నా రని ఆయన స్ఫూర్తితో మరింతగా ప్రజలకుసేవ చేస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోపెల శ్యామల,మండల మాజీఅధ్యక్షుడు కొ నకంచి రామకృష్ణ,గుత్తా వెంకటేశ్వరరావు,వేముల రమేష్ బాబు,కోపెల రా మారావు,తాళ్లూరి అప్పారావు,తోట రాధాకృష్ణ,తోట గిరిజ,నామావెంకయ్య, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,స్వర్ణ కృష్ణయ్య,మాదినేని అశోక్,గుగ్గిన్ని వెంకటే శ్వరరావు,వెల్లంపల్లి వేణు,మాదినేని లెనిన్,కొమ్మూరి శంకరయ్య,ఏరువా న వీన్,మేడ ధర్మారావు,మాలోతు నరసింహారావు,సాయిలు నాగయ్య,రేగళ్లనా గయ్య, కుషిని పెద్ద జగన్నాథం,బరపటి శ్రీనివాసరావు,జుజ్జురి శ్రీను,స్వర్ణ న రసింహారావు,తన్నీరు వెంకట్రావు,రాయల నరసింహారావు,ఉమ్మినేని శేఖర్, తాళ్లూరి రమణయ్య,తాళ్లూరి కార్తీక్, కంచర్ల శ్రీను,చావా వంశీ,అమర నేని సుధాకర్,గడ్డం వెంకటేశ్వర్లు,కట్ట కొండయ్య,తదితరులు పాల్గొన్నారు.





# సిపిఐ శత వసంత సభకు తరలిన సిపిఐ శ్రేణులు, కార్మికులు

కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త:

ఖమ్మంలో సిపిఐ శతవసంత ముగింపు సభకు కల్లూరు సిపిఐ శ్రేణులు కార్మిక సంఘాలు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేణు రాంబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక సంఘాలకు వెన్నంటి ఉన్న ఉంటున్నది ఎర్రజెండా పార్టీ వారని అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ కుమారి, అనూష మధ్యాహ్న భోజన మధ్యాహ్న భోజనం సంఘ నాయకులు వెంకటలక్ష్మి పాఠశాల స్వీపర్ల సంఘ నాయకులు మలేఖ ,రేణుక, కమలమ్మ ఆసుపత్రి కార్మిక సంఘ నాయకులు, మున్సిపాలిటీ సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావుకు 30వ వర్ధంతి సందర్భంగా నివాళులు

- సినీ రంగంలో రాజకీయ రంగంలో రెండు చరిత్రలు సృష్టించిన వీరుడు ఎన్టీఆర్
- తెలుగువారి ఆత్మ గౌరవాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్





**చంద్రుగొండ ప్రభాతవార్త :** జనవరి 18మాజీ ముఖ్యమంత్రి సినీ ప్రముఖులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు, చంద్రుగొండ, బెండాలపాడు, రావికంపాడు, గ్రామాల్లో టిడిపి నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిటిడి మండల అధ్యక్షుడు వారాది సత్యనారాయణ, జిల్లా నాయకులు కొదుమూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. మహానటుడిగా ప్రజల మనసులను గెలుచుకున్న ఎన్టీఆర్, ప్రజానాయకుడిగా ప్రజల జీవితాలను మార్చిన అపూర్వ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అన్నారు. ఒకే జీవితంలో సినీ రంగంలో, రాజకీయ రంగంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ అని. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా నిలిచి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో ప్రతిష్ఠించిన మహానాయకుడు ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన దార్శనిక నేతగా ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడు గా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు నల్లమోతు రఘుపతిరావు, నల్లమోతు రమణ, నెక్కడపు శ్రీనివాస్ రావు, నాగరాజు, పద్దం వెంకటేశ్వర్లు, వేణు, బోడేంపూడి విజయలక్ష్మి ౹, చాపలమడుగు వెంకటేశ్వర్లు, రాందాస్, పరమేశ్వరరావు, బాలు, తోళెం శేఖర్, ఊకం మోహన్ రావు, రాంబాబు, తేజ కిరణ్, సున్నం శోభన్, బి కోటేశ్వరరావు, ప్రసాద్, నెక్కడుపు రామారావు, తేజావత్ సర్వాన్, మద్దిరాల పెద్ద పిచ్చయ్య, పొన్నెబోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.


# నిరుపేదల ఆకలి తీర్చిన మహానేత ఎన్టీఆర్

- గ్రామాల్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు
- మండల కేంద్రంలో అభిమానులు భారీ బైక్ ర్యాలీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 18:**







తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. చంద్రుగొండ క్రాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. మండల కేంద్రంతో పాటు కాకర్ల, వినోబానగర్, గుండెపుడి, పాపకొల్లు పలు గ్రామాల్లో సైతం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఒక సంచలనంగా మొదలైన ప్రస్థానం ఎవరిదైనా ఉందంటే ఆల్ టైం రికార్డ్ ఎన్టీఆర్‌దేనని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన 90 రోజుల్లోనే పార్టీ అధికారంలోకి రావడం చారిత్రాత్మకమని అన్నారు. అంతేగాక పటేల్, పట్వారీ వ్యవస్థలకు చరమగీతం పాడిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని, పాలనకు నిజమైన అర్థం చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ నిరంతరం పోరాటం చేశారని, పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని చెప్పారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఎన్టీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కోటంరాజు, జిల్లా నాయకులు ఆరెం రామయ్య, ఏనుకూరు మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, తాళ్లూరి అప్పారావు, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, చలమల గోవిందు, రోకటి రంగారావు, వడ్డే వెంకటనారాయణ, మంగమూడి నాగేశ్వరరావు, కొడెం వెంకన్న, స్వర్ణ నర్సింహారావు, బెల్లంకొండ రాము, పోలుదాసు విజయ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, మాజీ సొసైటీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి, దుద్దుకూరు కృష్ణ ప్రసాద్, దుద్దుకూరి నాగేశ్వరావు, పార్టీ మండల కార్యదర్శి చాపలమడుగు రామ్మూర్తి, పోతురాజు రామారావు, బుడిపూడి ప్రభాకర్, ఇల్లంగి తిరుపతి, మోదుగు నరసింహారావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, నున్న రంగరావు, దుద్దుకూరు సుమంత్, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, గోపు రామకృష్ణ, మెంతుల కృష్ణ పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# పేదల సంక్షేమం కోసం చట్టాలు తెచ్చిన ప్రజా సేవకుడు... ఎన్టీఆర్

- తెలుగుదేశం పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు రామారావు
- రాజాపురం గ్రామంలో నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 18, ప్రభాతవార్త:** రాజకీయాల్లో యుగపురుషుడిగా పేరొందిన మహానుభావుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి కార్యక్రమంను నాయకులు,కార్యకర్తలు ఆదివారం నిర్వహించారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని పురస్కరించుకొని. అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలోని గంగిరెద్దుల బజార్ సెంటర్లో తెలుగుదేశం దిమ్మె దగ్గర గ్రామ అధ్యక్షుడు బన్నె కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అన్న అంటే గుర్తొచ్చే నందమూరి తారక రామారావు. తెలుగుదేశం పార్టీని స్థాపించి. తెలుగు ప్రజలను ప్రాంతీయ భావనలతో ఏకం చేశారని. పేదల సంక్షేమం కోసం ఎన్నో చట్టాలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ ప్రజా సేవకుడు అయ్యారని కొనియాడారు. పలువురు మాట్లాడుతూ ఆయన గుర్తులు రాష్ట్రంలో ఎప్పటికి మర్చిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో జానపాటి శ్రీను,చెన్నుబోయిన లక్ష్మణ్,సత్యం, ఇళ్ల శ్రీను,దండి అప్పయ్య,అన్నపురెడ్డి సుబ్బారావు,రామారావు,రవి, బుడుపులు చెన్నారావు,రాము తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వందేళ్ళ వసంతానికి ఎర్రజెండాలతో ఎరుపెక్కిన బస్సులు

- మండలం నుంచి వందలాదిగా తరలివెళ్లిన నాయకులు



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని లోతువాగు, ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీల నుంచి స్వచ్ఛందంగా వందల సంఖ్యలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఖమ్మంలో నిర్వహించనున్న సభకు తరలి వెళ్లారు. ఆయా పంచాయతీల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, స్థానిక సీపీఐ నాయకులు కార్యకర్తలు. బయలుదేరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను విజయవంతం కోసం హాజరవుతున్నట్లు కార్యకర్తలు అన్నారు. దింతో బస్సులు, రోడ్లు అన్ని ఎర్రజెండాలతో ఎరుపెక్కాయి...

# ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**




తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. సమాజంలో సగభాగమునకు పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని,లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నేటి పరిస్థితులలో స్వేచ్ఛ,సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం,నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి కే రమణ చెన్నూరి వెంకటరమణ సుశీల ఎస్ కే చోటిమా కనక శ్రీ డి నాగలక్ష్మి సరోజినీ సిహెచ్ ధనలక్ష్మి ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల ఆధ్వర్యంలో సీఎం సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





**పాల్వంచ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లాలోని మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఆదివారం పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుండి, కార్పొరేషన్ 27 డివిజన్ల నుండి 100 కార్లతో సుమారు 500 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీ పాల్వంచ పట్టణంలోని దమ్మపేట రోడ్, పాత పాల్వంచ, నవభారత్, కేఎస్ఎం నుండి ఖమ్మం వరకు సాగింది. పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, కోండం వెంకన్న గౌడ్ లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ కార్పొరేషన్ 27 డివిజన్లకు చెందిన కన్వీనర్లు, కో కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నవత పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- గురువులకు ఘనంగా సన్మానం**

**పాల్వంచ టౌన్, జనవరి 18(ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో స్వర్గీయ డాక్టర్ టీవీ రామ్ స్థాపించిన నవత పబ్లిక్ స్కూల్ 1998-99 విద్యా సంవత్సరం టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నవత పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై తమ మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేస్తూ క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. పాల్వంచ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, సీనియర్ పాత్రికేయుడు జైనుల సేవలను ఈ వేదికపై ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. గురువులు అందించిన విద్య, విలువలు తమ జీవితాల్లో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో తెలిపారు. ఈ ఆత్మీయ కలయికలో విద్యార్థులు ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు



జైనుల్లా, సైదులు, సాయి, రఘురాం, జీ.ఎస్.కుమార్, స్వరూప రాణి, మనీ, రజిని, ఇంద్రజ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పూర్వ విద్యార్థులు శరత్, రవి, ప్రణీత్, గోపి, వంశీ, ప్రవీణ్, దీప్తి, శశికళ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాలకు ఖమ్మం బయలుదేరిన ఎర్రసైన్యం

**పాల్వంచ టౌన్, జనవరి 18(ప్రభాతవార్త):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావానికి వంద సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహిస్తున్న శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఖమ్మం సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉమ్మడి పాండురంగాపురం పంచాయతీ నుంచి ఎర్రసైన్యం ఉత్సాహంగా బయలుదేరింది. ప్రతి పేదవాడి హక్కులను హక్కులుగానే గుర్తించి, ప్రజలను చైతన్యవంతం చేసే పార్టీలు ఏవైనా ఉన్నాయంటే అవి కమ్యూనిస్టు పార్టీలేనని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమ్యూనిస్టు అంటే నిలబడి ప్రశ్నించే గొంతుక అని, కార్మికులు, కర్షకులు, పీడిత వర్గాల ప్రజల విముక్తి కోసం నిరంతరం పోరాడే సిద్ధాంతమే కమ్యూనిజమని తెలిపారు. దేశంలో ఎన్నో కొత్త పార్టీలు వస్తూ పోతున్నప్పటికీ, ప్రజల పక్షాన పక్కాగా నిలబడి, లోకల్ సమస్యలపై పోరాడే దమ్మున్న పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిలిచిందన్నారు. "దున్నేవాడిదే భూమి" అనే సిద్ధాంతానికి కట్టుబడి, ప్రభుత్వంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా పేదల గొంతుకగా నిలిచే పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని స్పష్టం చేశారు. వందేళ్ల కాలంగా ప్రజాపక్షంలో నిలబడి, ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాడుతూ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న పార్టీగా సిపిఐ చరిత్ర సృష్టించిందన్నారు. అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలబడిన



ఏకైక పార్టీ సిపిఐ అని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తమకు ఎంతో గర్వకారణమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల సహాయ కార్యదర్శి గుండాల నాగరాజు, మన్నెం వెంకన్న, మాజీ ఎంపీటీసీ బాలు, బద్రు నాయక్, రవి నాయక్, లాలు లక్ష్మణ్, ఆడెపు వెంకట్రామయ్య, బండారు నాగేష్, జక్కుల సురేష్, వార్డు నెంబర్ వీరేందర్, అనిల్, సాయి, బాలు, రవి రాజా, బానోత్ పంతులు నాయక్, మాజీ సర్పంచ్ రమేష్, వినోద్ నాయక్, కోటి తిరుపతయ్య, దాసరి రమేష్, తవసిలగూడెం సర్పంచ్ గలిగా రమేష్, ముంతా బుచ్చయ్య, శ్రీరాములు, వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేయర్ పీఠం బరిలో ప్రముఖ వైద్యుడు

**- ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే రాజకీయంలోకి..**

**కొత్తగూడెం, జనవరి 18 ప్రభాతవార్త:**



నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని అధిష్టించేందుకు ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్తగూడెం కార్పొరేషన్ స్థానాన్ని ఎస్టీ జనరల్ చేయడంతో మరింత ఉత్కంఠ భరితంగా ఎన్నికలు మారినట్లు తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ప్రముఖ వైద్యుడు బిఎస్ రావు కార్పొరేషన్ మేయర్ పదవి కోసం బరిలో ఉండునట్లు తెలుస్తోంది. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న ఆయన కార్పొరేషన్ మేయర్ స్థానం దక్కించుకునేందుకు పావులు కలుపుతున్నట్లు తెలుస్తోంది. కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్లో డాక్టర్ బి.ఎస్.రావు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఇప్పటికే తాను చేస్తున్న ప్రజాసేవ కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరికి తెలిసిందే. తాను రాజకీయంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని భరోసా కల్పిస్తూ ఎలాగైనా కార్పొరేషన్ మేయర్ స్థానం తనకే కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే అధికార పార్టీ నుంచి పనిలో ఉంటారా లేక వామపక్ష ప్రతిపక్షాల పార్టీల నుంచి ఆయన బరిలో ఉంటారా లేదంటే స్వతంత్రంగా పోటీ చేయనున్నారా అనే విషయాలు వెల్లడి కావలసి ఉంది. ఏ పదవి లేనప్పుడే మారుమూల ప్రాంతాల్లోని ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుకున్న డాక్టర్ బి.ఎస్.రావు తనకు మేయర్ పదవి వస్తే మాత్రం కచ్చితంగా ప్రజలకు మేలు చేస్తారని పలువురు భావిస్తున్నారు. మేయర్ పదవి ఎస్టీ జనరల్ కావడంతో బిఎస్ రావు కచ్చితంగా గెలిచి తీరుతాలంటూ గెలుపు పవనాలు అన్ని ఆయన వైపే ఉన్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులకు లేఖలు పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గృహజ్యోతి విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయ వినియోగదారులకు లక్ష్మీదేవి పల్లి మండల విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బందితో కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన లేఖలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎటువంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన 1912 కు లేదా సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేసిన వెంటనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఎల్ఎం రాధాకృష్ణ, ఏడుకొండలు, ఆరిఫ్, పురుషోత్తం, కోటేష్, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజం

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:**




ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. రామవరంలోని సాధన గ్రౌండ్ లో జరుగుతున్న లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 3 లో భాగంగా ఆదివారం యంగ్ స్టార్స్ లెవెన్, టీచర్స్ లెవెన్ మధ్య జరిగిన కప్ క్రికెట్ మ్యాచ్ లో యంగ్ స్టార్స్ క్రీడాకారుడు కమల్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీ ని ప్రదానం చేశారు. ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ... చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని, ప్రతీ రోజు క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. 40సంవత్సరాల పైబడిన వారి కోసం లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. గత రెండు సీజన్ ల వలె ఈ సీజన్ కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. యంగ్ స్టార్స్ జట్టు క్రీడాకారులు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 10ఓవర్లలో 118 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన టీచర్స్ లెవెన్ జట్టు యంగ్ స్టార్స్ జట్టు కట్టుదిట్టమైన బౌలింగ్, ఫీల్డింగ్ చేయడంతో నిర్ణీత 10 ఓవర్లలో 83 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ జట్టు 35పరుగుల తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాజు, లింగేష్, రమేష్, దుష్యంత్, రఫీ, శరత్, నున్న శివ తదితరులు పాల్గొన్నారు.



# చొల్లంగి అమావాస్య సందర్బంగా వివిధ గోశాలలకు దాణా వితరణ

**ఖమ్మం కల్చరల్ జనవరి 18 ప్రభాతవార్త:**

శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో విశేషమైన ఆదివారం పుష్య మాస చొల్లంగి అమావాస్య తిథిని పురస్కరించుకొని గోదాన వితరణ చేశారునగర పెద్దలు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, స్థానిక దాల్ మిల్ యజమానులు, మొక్కజొన్నల వ్యాపారులు, గ్రేయిన్ మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యులు తదితర గోభక్తుల ద్వారా సేకరించిన సుమారు రూ.69,000=00ల విరాళములచే గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.46,000/, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర గోశాల వారికీ రూ 13,000/, శ్రీ లక్ష్మి ్మ రంగనాథ స్వామి గోశాల వారికి 8,000/ విలువ గల ట్రాక్టర్ వరిగడ్డిని, శ్రీ గుంటిమల్లేశ్వర స్వామి గోశాల మరియు శ్రీ శృంగేరి శారద పీఠం గోశాలల వారికి 2,000/ తదితర బెల్లంబాక్స్ లు, తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, వరిపేలాలు, పచ్చిగడ్డి తదితరములకు సంభందించిన గో దాణాను ఆయా గోశాలల భాద్యులకు దాతల పక్షనా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ ్మ నరసింహారావు, దేవరశెట్టి రామారావు,సూరినేటి మల్లేశం, మిట్టపల్లి ప్రభాకర్ రావు, వంగవీటి నవీన్, చల్లా రమేష్, కటకం ఉదయభాస్కర్, జంగిలి రమణ, జల్లేపల్లి శ్రీరాంరావు, పెనుగొండ ఉమా శంకర్, మైలవరపు భద్రయ్య, కారంశెట్టి నాగేశ్వర రావు,



సుంకర యెల్లారావు, కందిబండ రమేష్ తదితర సభ్యులు మరియు గోభక్తులు, మహిళా భక్తులు తదితరులతో పాటు ఆయా గోశాలల భాద్యులు శ్రీ ఓం నారాయణ గారు, శ్రీమాన్ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విశేషమైన ఈ రోజున గో దాణా కు సహకరించిన పెద్దలకు, దాతలందరకు, గోభక్తులకు ఆయా గోశాలల వారు ధన్యవాదములు తెలుపుతూ, శ్రీస్వామి వారి మరియు ముక్కోటి దేవతల నిలయమైన నడిచే ప్రత్యక్ష దైవం శ్రీ గోమాతల అనుగ్రహం కలగాలని ఆశిస్యులు, ధన్యవాదములు తెలిపారు.




# సరోజ ఆశ్రమంలో సేవామూర్తి డాక్టర్

- గీతా పావని జన్మదిన సంబరాలు
- అన్నదానంతో ఆనంద విహారం..
- పది వేల విరాళంతో మానవతా స్పర్శ

భద్రాచలం కల్చరర్ ప్రభాతవార్త :



"మనిషి జీవితం సేవకు అంకితం అయితేనే సమాజం పట్ల ఋణం తీరుతుంది" అని భావించే సూర్య హాస్పిటల్స్ నెఫ్రాలజీ పీడియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ గీతా పావని తన జన్మదినాన్ని ఈసారి సేవకే



అంకితం చేశారు. స్థానిక సరోజ ఆశ్రమాన్ని సందర్శించిన ఆమె, అక్కడి వృద్ధులు-వికలాంగుల సేవార్థం రూ.10,000 విరాళం అందించి అన్నదానాన్ని నిర్వహించడం విశేషం.ఈ కార్యక్రమంలో సూర్య హాస్పిటల్ మేనేజ్‌మెంట్ నుంచి డాక్టర్ పవన్ రెడ్డి ఎండి, ప్రముఖ సేవా దాతలు గాదె మాధవరెడ్డి, జయచంద్ర రెడ్డి, సిబ్బంది, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ గీతా పావనిని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది స్ఫూర్తి పొందేలా చేస్తాయని పేర్కొన్నారు. వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతను వినూత్నంగా నిర్వర్తిస్తున్న గీతా పావని ఈ సందర్భంగా "సమాజం ఇచ్చిన ప్రేమను తిరిగి ఇలాగే సేవ రూపంలో అందించడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను" అని అన్నారు. స్థానికులు ఆమె సేవా భావాన్ని ప్రశంసిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అందరివాడు ఎన్టీఆర్: శెట్టి

**ఖమ్మం అర్బన్, జనవరి (ప్రభాతవార్త):**



తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అందరి వాడని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్ ఎన్టీఆర్ కూడలిలో ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పేద బడుగు బలహీన వర్గాలకు అనేకమైన సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి అందరి కడుపు నింపిన మహా నాయకుడని అన్నారు. బిసిలకు రాజ్యాధికారము ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దని తెలుగు జాతి వున్నంత వరకు ఎన్టీఆర్ అందరి మనసులలో స్థిరంగా నిలిచివుంటాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లమల వేణు,సోమారపు ఉపేందర్ రెడ్డి, కొడాలి రత్నాకర్, బత్తుల బసవపున్నయ్య, పొదిల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పోలీసుల భారీ భద్రత ఏర్పాట్లు

- పర్యవేక్షించిన సీపీ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు పర్యవేక్షి ంచారు.వాహన ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పగడ్బందీ చర్యలు చేపట్టారు. హెలికాప్టర్లో మద్దులపల్లి కి చేరుకున్న ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా



కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలే చర్యలు తీసుకున్నారు. అనంతరం సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఎస్ఆర్ బిజిఎన్ఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన సభ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కావడంతో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం సభలో ప్లే కార్డు ప్రదర్శన

- ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు ఇవ్వండి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు విజ్ఞప్తి

**ఖమ్మం జనవరి 18, ప్రభాతవార్త:**



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం మద్దెలపల్లి లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్లే కార్డులను ప్రదర్శించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని గత అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రులు చుట్టూ పలుమార్లు తిరిగినా కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తో పాటు పలువురు జర్నలిస్టులు ప్లే కార్డులను సీఎం సభలో ప్రదర్శించటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తోపాటు స్టేజి పైన ఉన్న మంత్రులు అందరూ ప్లే కార్డులను గమనించినప్పటికీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రస్తావించకుండా వెళ్లిపోయారు. ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు కల్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం సభకు తరలిన సిపిఐ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి18:** ఖమ్మం సిపిఐ శత జయంతి ముగింపు వేడుకల బహిరంగ సభకు ఆదివారం మణుగూరు నుంచి పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ శ్రేణులు తరలినారు. మణుగూరు మండలం, పట్టణం నుండి సుమారు 30 బస్సులు ,15 కార్లు ట్రాలీలు తో పెద్ద ఎత్తున జన సమీకరణతో ఖమ్మంకు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు తరలి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 18:**



మండల పరిధిలోని జానంపేట గ్రామానికి చెందిన కొమరం నాగేశ్వరరావు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతునికి భార్య సరోజిని, నలుగురు సంతానం అంజలి, అక్షిత, ప్రశాంతి, గాయత్రి లు అనాధలుగా మారారు. విషయం తెలుసుకున్న మహర్షి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోలం శ్రీనివాసరావు ఆదివారం పైడిపల్లి వెంకట కృష్ణయ్య ఫౌండేషన్ నిర్వాహకులు హైకోర్టు న్యాయవాది పైడిపల్లి చైతన్య దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నిర్వాహకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయన్ని అందజేశారు. దాతలు ఎవ్వరైనా స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో విష్ణు, చందు, సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# హోరాహోరీ ఫైనల్‌తో ముగిసిన ఎంఆర్పీఎస్ క్రికెట్ టోర్నీ

- విన్నర్‌గా ఆర్‌కే ll జట్టు
- రన్నరప్‌గా మిట్టగూడెం ll జట్టు
- టోర్నిలో పాల్గొన్న 40 జట్లు
- ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 18:**



మండల వ్యాప్తంగా 40 జట్లు పాల్గొనడంతో నిర్వహించిన ఎంఆర్పీఎస్ క్రికెట్ టోర్నీ చివరి రోజు ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌తో విజయవంతంగా ముగిసింది. అశ్వాపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 11వ తేదీన ప్రారంభమైన ఎంఆర్పీఎస్ క్రికెట్ టోర్నీ 18వ తేదీ వరకు క్రీడాభిమానుల ఉత్సాహం నడుమ కొనసాగి, ఆదివారం ఘనంగా ముగిసింది. మండలం నలుమూలల నుంచి మొత్తం 40 జట్లు ఈ టోర్నీలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ ఆర్కే లెవెన్ - మిట్టగూడెం లెవెన్ జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన మిట్టగూడెం 11 జట్టు 10 ఓవర్లలో 105 పరుగులు చేసింది. 106 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన ఆర్కే 11 జట్టు 9.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా కొనసాగిన ఈ పోరులో చివరికి ఆర్ కె లెవెన్ జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగామొదటి బహుమతి దాతలు నల్లగట్ల సత్యప్రకాష్, వల్లెపోగు రమేష్ మాట్లాడుతూ, క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నీలు మరింత ఎక్కువగా జరగాలని ఆకాంక్షించారు. క్రీడాస్ఫూర్తితో గెలుపు, ఓటములను స్వీకరించాలన్నారు. క్రీడల ద్వారానే మంచి భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ద్వితీయ బహుమతి దాత ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ యువతలో అపారమైన ప్రతిభ దాగి ఉందని పేర్కొన్నారు. దానికి వేదికలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి యువకుడు చదువుతో పాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ఇటువంటి టోర్నీలను ప్రతి ఏడాది నిర్వహించాలని కోరారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా తాము ముందుకు వస్తామని తెలిపారు. అనంతరం ఎంఆర్పీఎస్ టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ, టోర్నీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు ప్రశంసలకు అర్హులని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడిన తీరు అభినందనీయమన్నారు. క్రమశిక్షణతో మ్యాచ్‌లు నిర్వహించిన జట్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో టోర్నీలు నిర్వహిస్తామని వెల్లడించారు. సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నీ మొత్తం నిర్వహణలో ఇసంపల్లి కృష్ణ, రామకృష్ణ, సురేష్, శేఖర్, భాస్కర్ తదితరులు కీలక పాత్ర పోషించారు. టోర్నీ జరిగిన ఈ వారం రోజులు బాబు జగజీవన్ కాలనీ యువత టోర్నమెంట్ కు సహాయ సహకారాలు అందించారు.

# ఖమ్మం సభకు భారీగా తరలిన ఏఐటీయూసీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుండి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ టీ యూ సీ) నాయకులు ఆదివారం ఖమ్మం సభకు భారీగా తరలి న్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు మణుగూరు ఏరియా లో నుండి ఏఐటీయూసీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లాతున్నారు. తొలుత నిర్వహించి ప్రదర్శనకు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రాంగోపాల్ ఆధ్వర్యంలో నాయకత్వం వహించారు. మణుగూరు నుండి ప్రత్యేక వాహనాల్లో ఎర్రజెండాలు పట్టుకుని, నినాదాలు చేస్తూ కార్మిక శ్రేణులు ఉత్సాహంగా బయలుదేరారు. ఈ 100 ఏళ్ల శత జయంతి ఉత్సవాల బహిరంగ సభకు బయలుదేరిన వారిలో వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామ నరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జి పుల్లారావు, ఆఫీసు బేరర్లు ఆవుల నాగరాజు, గోలి గంగాధర్ రావు, ఆదర్ల సురేందర్, బి సురేంద్రరావు, ఫిట్ సెక్రటరీలు శనిగరపు కుమారస్వామి, గుంపెన శ్రీనివాసరావు, ఆంథోని రవికుమార్, సాయి ప్రకాష్ చారి, రత్నం శివకుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, కౌన్సిల్ నెంబర్స్, సేఫ్టీ మరియు మైన్స్ కమిటీ మెంబర్స్ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

**- పినపాక నియోజకవర్గం టిడిపి పార్టీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, వట్టం నారాయణ దొర**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18:**



యుగపురుషుడు ఎన్టీఆర్ అని, పాలనా సంస్కరణలకు ఆద్యుడు, కారణజన్ముడు అని పినపాకనియోజకవర్గ అడ్ హక్ కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతి రావు, వట్టం నారాయణ దొర లు అన్నారు. ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ పట్టణ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచందర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజాసేవ, సమాజ శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ ఎన్టీఆర్ చేపట్టిన ప్రతిసంస్కరణా నేటి తరానికి మార్గదర్శకమై నిలుస్తుందన్నారు. సినీ వినీలాకాశంలో ధ్రువతారగా, రాజకీయ యవనికపై విజయానికి చిరునామాగా మారిన నందమూరి తారకరాముడి ప్రయాణంలో ప్రతి అడుగూ ఓ సంచలనమే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చల భారతి, మండల మాజీ అద్యక్షులు దొడ్డి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ళ ఆంజనేయులు, పట్టణ కోశాధికారి ముసునూరి చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మద్దెల భద్రయ్య, పార్టీ సీనియర్ నేతలు మల్లిడి లోకేష్, యార్లగడ్డ రాజా, ముమ్మినేని సత్యనారాయణ, చిర్రా శ్రీనివాస్, చిర్రా రవి కుమార్, మనుకొండ రఘురామ్, దరపునేని కేశవులు, మనుకొండ ఉమాకర్, చావా రామారావు, చావా శ్రీదేవీ, ఖమురున్నిష బేగం, మడి శాంత, దర్పునేని హరి, బచ్చల సుమేష్, గడదాసు రాము, గఫూర్, గుండా రామచందర్ రావు, ఎగ్గడి ముత్తయ్య, మేదరమెట్ల నాగేశ్వరరావు, సుగ్గుల సూరిబాబు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ అసిస్టెంట్‌లకు హెల్పర్ యాక్టింగ్‌లు నమోదు చేయాలి

**- మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జనరల్ అసిస్టెంట్ లకు హెల్పర్ యాక్టింగ్ లు నమోదు చేయాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. అయన ఆదివారం కెసిహెచ్ పి ని సందర్శించి అక్కడ పనిచేసే కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా డస్ట్ కంట్రోల్ మాస్క్ లు, చేతి వేళ్ళకు అవసరమైన గ్లోజ్ లు ,షూస్ కు సంబంధించిన సాక్సులు కార్మికులకు సకాలంలో అందించాలని ఆయన కోరారు.

# తక్షణమే ప్రధాన రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**- మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 18:**



ఎన్నో రోజుల నుండి మరమ్మతులకు నోచుకోని ప్రధాన రహదారి కనీసం మేడారం జాతర సందర్భంగా అయిన ప్రధానరహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని మణుగూరు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. అయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. అనేక దపాలుగా ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు చేసినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని అన్నారు ఇంత దారుణమైన పరిస్థితి మునుపెన్నడూ దాపురించలేదన్నారు. సమ్మక్క సారక్కలపై ఉన్న ప్రేమను ప్రజలపై కూడా పాలకులు చూపించాలని అన్నారు. ఈ సమ్మక్క సారక్క జాతర సందర్భంగా రోడ్లు మరమ్మతులు జరిపించకపోతే ప్రజల నుంచి వచ్చే తీవ్రమైన ప్రతిఘటనను ఎదుర్కోక తప్పదని తెలిపారు.

# ఇల్లందు అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

**ఇల్లందు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త:**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. ఆదివారం పట్టణంలోని 3, 5, 6, 7, 8, 9, 10 వార్డుల్లో ఆమె విస్తృతంగా పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో ఇల్లందును మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దామని, సెంట్రల్ లైటింగ్ వంటి సౌకర్యాలు బిఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని గుర్తుచేశారు.

**- కాంగ్రెస్‌పై విమర్శలు**

గత రెండేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, మాయమాటలతో ఓటర్లను మోసం చేస్తోందని విమర్శించారు.



**- ఓటర్లకు విన్నపం**

అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టండి.. కాంగ్రెస్‌ను నమ్మితే మున్సిపాలిటీ పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. అని హరిప్రియ నాయక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో నంబర్ 3పై సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పాదయాత్ర

**- ఇచ్చిన వాగ్ధానాలు అన్ని ప్రజా ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి**

**టేకులపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:**

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఈరోజు సేవాలాల్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు. ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... వచ్చేనెల 5 న శుక్రవారం లక్ష్మీ మ్రదేవి పల్లి మండల కేంద్రంలో, 12న గురువారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల స్థాయి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. బివీ 3 సుప్రీంకోర్టు రద్దు వల్ల గిరిజన నిరుద్యోగులు గణనీయంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ ఏడాది మార్చి 25 నుంచి 29 వరకు ఇల్లందు మండలం నుంచి భద్రాచలం ఐటీడిఏ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని ప్రకటించారు. జీవో 3 స్థానంలో కొత్త జీవో తీసుకువచ్చి గిరిజనులకు



మేలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో గిరిజనుల పాత్ర ప్రాముఖ్యమైనదని, ఏజెన్సీ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచారని గుర్తు చేశారు. పోడు భూములకు పూర్తి సర్వే చేసి హక్కు పత్రాలు కల్పించాలి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, ప్రచార కార్యదర్శి జరుపుల లాలు నాయక్, మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్, బోడ బాలు నాయక్, పవన్ కళ్యాణ్ నాయక్, బోడ శేఖర్ నాయక్, ధరావత్ కొక్క నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు బయలుదేరిన సిపిఐ పార్టీ శ్రేణులు

**టేకులపల్లి జనవరి 18 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు వరకు చలో కామ్రేడ్ చలో చలో ఖమ్మం భారీ బహిరంగ సభకు మండల కేంద్రం నుండి సిపిఐ పార్టీ శ్రేణులు బయలుదేరారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ తెలిపారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్ర అనేది పేదల కోసం పోరాటం. కార్మికుల హక్కుల కోసం ఉద్యమం రైతుల బతుకుల కోసం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీది. 1925లో ప్రారంభమైన సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయి 101 సంవత్సరం లోనికి ప్రయాణంలో సామాజిక న్యాయం సమానత్వం లౌకికత్వం అనే సిద్ధాంతంతో దేశ ప్రజలకు మార్గదర్శనంగా నిలిచింది కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువ శక్తిగా కార్యకర్తలు మారాలని పార్టీని బలోపేతం చేయాలని ముఖ్యంగా



ప్రజాసంఘాలను మహిళా సంఘాలను కార్మికుల కర్షకుల పక్షాన పోరాటం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయితా శ్రీరాములు నాగార్జున చారి డేగల రమేష్ భాస్కర్ శ్రీను సుందర్ పాల్ మధు సతీష్ రవీందర్ చింత కన్నయ్య నాగేశ్వరావు యువరాజు ఇందిరా సుగుణ అరుణ మల్లేశ్వరి రాం బాయ్ నరసమ్మ వెంకటరమణ మోతి సోనీ కృష్ణవేణి జయమ్మ అవంతిక లలిత బిచ్చులి విజయ స్వరూప తదితరులు సభకు బయలుదేరారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి నివాళులు..

**- నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన**

**యుగ పురుషుడు ఎన్టీఆర్**

**టేకులపల్లి జనవరి 18 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి మోహన్ రావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన సమతావాది స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆ మహానాయకుని స్మృతికి నివాళులర్పిద్దాం అని వారు తెలిపారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని, ఆయన అడుగుజాడలలో తెలుగు తమ్ముళ్లు నడుస్తామని తెలిపారు, ఆయుగా పురుషుని వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోరంట్ల రవి, గుడిపూడి కృష్ణార్జునరావ్, ఏపూరి వెంకన్న, కూచిపూడి నాగయ్య, రాయల రాజేష్, మూడ్ కుమార్, రాయల నాగయ్య, బొగ్గారపు అజయ్, తోటకూరి జయంత్, సామినేని సతీష్, తోటకూరి సందీప్, గుడిపూడి హరీష్, బోడ హిమ సాయి, నెల్లూరి శ్రీను, రాయల శ్రీవాస్, రాయల ఉద్యన్ అర్రివ్, తోటకూరి ఆయుష్, రవి తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి: టియుసీఐ

**ఇల్లందు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త :**




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవనంలో దొడ్డి కొమరయ్య హాలులో రాష్ట్ర అధ్యక్షులు కే సూర్యం అధ్యక్షతన జరిగిన సదస్సులో రిటైర్డ్ డిప్యూటీ సిఎల్సి అశోక్ సామ్రాట్ పారిశ్రామిక సంబంధాల కోడ్, కే సూర్యం సామాజిక సామాజిక భద్రత కోడును, ఎస్ ఎల్ పద్మ రాష్ట్ర కార్యదర్శి వృత్తిపరమైన కోడులను , నాలుగు లేబర్ కోడు అమలు కార్మికుల హక్కుల హననానికి ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నిబంధనల ఉల్లంఘన అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు సులభతర వ్యాపారం చేసుకోవడానికి కార్మికులను అధిక దోపిడీ చేసుకోవడానికి తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను కార్మిక వర్గం తిరస్కరించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంఘనిర్మాణం పైన ఆంక్షలు లేఆఫ్ మూసివేత యాజమానుల ఇష్టానుసారం చేసుకోవడానికి తెచ్చినవే ఈ లేబర్ కోడ్స్ అని వారూ విమర్శించారు. కార్మిక శాఖను ఫెసిలిటేటరుగా మార్చడం వలన కార్మికులను యాజమానులు శ్రమదోపిడి తీవ్రతరం చేస్తారన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకునే కార్మిక శాఖను నిష్ప్రయోజనంగా మార్చడం వల్ల కార్మికులకునష్టం చేస్తుందన్నారు. పని భారం పెంపు 50 మంది ఉన్న కార్మికులకు ఎలాంటి భద్రత చట్టబద్ధత ప్రయోజనాలు కనీస వేతనాలు లేని స్థితిని కార్మిక కోడ్స్ తీసుకొస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితులలో కార్మిక వర్గం జీవించడం కష్టతరమైందన్నారు ఒకవైపు ద్రవ్యోల్బణం ,పన్నులపారం, అధిక ధరలు కార్మికులను పట్టిపీడిస్తుంటే మరోవైపు కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారులు కార్మికులను ఎదేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ ద్వారా తెరలేపిద్దన్నారు. బ్రిటిష్ కాలం నాటి వలస చట్టాలన్నీ చాలావరకు బూజు పట్టిపోయాయని అంటూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ మార్చడం, తీవ్రమైంద అన్నారు. వివిధ రంగాల కార్మికులు పోరాడి సాధించుకున్న ప్రత్యేక చట్టాలను కాలరాస్తూఉద్యోగ భద్రత లేని స్థితిని తెచ్చిందన్నారు. కాంట్రాక్టు లేబర్ ఆబాల్యూషన్ చట్టం కోడ్స్ లో కలుపుతూ ప్రధాన యజమానినిబాధ్యత నుండి తప్పిస్తూ కాంట్రాక్టర్ చేతిలో బానిసలుగా జీవించే స్థితిని కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. సంఘటిత అసంఘటితరంగా కార్మికులు జీవనం మనుగడను ప్రశ్నార్థకంగా మార్చడమే లేబర్ కోడ్ లక్ష్యం అన్నారు. కార్మికుల శ్రమ శక్తిని పెట్టుబడిదారి యాజమాన్యాలు, కార్పొరేట్ కంపెనీలు తమ దోపిడిని పెంచే చర్యలపై ఉద్యమించాలన్నారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చా లేబర్ కోడ్స్ రద్దు పై పోరాడాలన్నారు. 4 లేబర్ కోడ్స్ రద్దుకై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కోడ్స్ ను రద్దు చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసేవరకు ఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలి. టి యు సి ఐ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్ నుపా భాస్కర్ ,సుందర్ తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మెచ్చా

**దమ్మపేట, జనవరి 18 (ప్రభాతవార్త):** దమ్మపేట మండల పరిధిలోని గోపాలపురంలో గోపాలపురం, గుర్వాయిగూడెం, జమేధారుబంజరు గ్రామాల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీ బాల్ టోర్నమెంట్‌ను ఆదివారం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు.



అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీ బాల్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ ఆటలు అనేవి మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ప్రతీ ఒక్కరూ క్రీడల్లో రాణించాలని అధికారం ఉన్నా లేకున్నా క్రీడల విషయంలో యువతకు ఎప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుత్ రావు, మాజీ వైస్ సర్పంచ్ దారా మల్లికార్జునరావు, దారా యుగంధర్, సోయం వీరభద్రం, మన్నెం అప్పారావు, పాశం ప్రసాద్, యార్లగడ్డ శ్రీను, అశోక్, ఏసు, శ్రీను, రాంబాబు, పిట్టల నవీన్, పానుగంటి గణేష్, లక్కీ,నాని తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించేవిధగా కేంద్ర లేబర్ కోడ్‌లు

**దమ్మపేట, జనవరి 18 (ప్రభాతవార్త):** దేశంలో కోట్లాది మంది కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వారికున్న హక్కులను హరించేందుకు కేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం మండలంలోని గండుగులపల్లిలో భాగ్యమ్మ



అధ్యక్షతన జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో మంద బలం చూసుకుని తమ ఇష్టం వచ్చినట్టు చట్టాలను తీసుకొచ్చి కార్మికులు, రైతులు ప్రజల హక్కులను హరించాలని చూస్తే కార్మిక వర్గం చూస్తూ ఉండబోదని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు కావటం అంటే కార్మికుల ఉద్యోగ భద్రత గాలికి ఎగిరిపోవడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, మండల నాయకులు రామకృష్ణ, జ్యోతి, సుజాత, కృష్ణవేణి, మహాలక్ష్మి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల సభకు కదం తొక్కిన పార్టీ శ్రేణులు...

**కొణిజర్ల జనవరి 18 ప్రభాత వార్త :** ఆదివారం ఖమ్మం కేంద్రంలో జరిగిన సిపిఐ వందేళ్ల చారిత్రాత్మక సభకు కొనిజర్ల మండలం నుండి గ్రామ గ్రామాన ఊరూరా బస్సులు,ఇతర వాహనాల్లో సిపిఐ పార్టీ శ్రేణులు భారీ జన సమీకరణతో కదం తొక్కి కళా





తోరణంలా,వెల్లి సభను విజయవంతంగా ముందుకు నడిపారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పోరాటమే ధ్యేయంగా భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించిన నాటి నుండి అనేక కష్టనష్టాలను నిర్బంధాలతో పాటు వేల సంఖ్యలో కమ్యూనిస్టుల ప్రాణ త్యాగాలు అర్పించి పార్టీని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని, వారి వారి త్యాగాల ఫలితమే నేడు వందేళ్ల కాలం పూర్తి చేసుకొని చారిత్రాత్మక సభ నిర్వహించుకునేలా నడిపించిందని, తద్వారా పేద బడుగు, కర్షక కార్మిక కట్టాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించిందని, ప్రజల కష్టాలు ఉన్నంతవరకు కమ్యూనిస్టులు ఉంటారని, మరణం లేని పార్టీ ఏదైనా ఉన్నది అంతే అది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అని, ప్రజలు కూడా స్వచ్ఛందంగా ప్రజా పోరాటాలకు ముందుకువచ్చి, ప్రజల హక్కుల సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

## గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

**తొర్రూరు జనవరి 18 ప్రభాతవా** మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మునిగంటి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఇంటి వద్ద ఉంటున్న బాధితుడికి ఆదివారం తొర్రూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రూ . 22వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మామిండ్లపల్లి నగేష్ మాట్లాడుతూ సంఘ సభ్యులు ఎవ్వరికి ఆపద వచ్చిన ఆదుకుంటామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగరాజు చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలనుకున్నవారు.ఫోన్ పే, గూగుల్ పే: 9849060776 నంబర్ కు పంపి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారి కోరారుఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు తంగళ్ళపల్లి విష్ణు, ఉపాధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న, కోశాధికారి పోలోజు బిక్షపతి, ఇటికేల రాధాకృష్ణ,ఇటికెల వేణు, ఎం. రాహుల్, పెండోట కిషన్, అశోక్, రామక్రిష్ణ, రోజా, 3వ వార్డు సభ్యులు బొమ్మగాని వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో తాటి


**దమ్మపేట రూరల్ జనవరి 18 ప్రభాతవార్త :**



చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుక మండల కేంద్రం లోని మందలపల్లి గ్రామంలోనూ, చౌదరి సంఘం భవన్లో మండల కేంద్రం దమ్మపేట లోను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తాటి వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని నేటికీ సంక్షేమ పథకాలు నాటి ప్రభుత్వాల అమలు చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. 25 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించిన మహనీయుడని, మండలి వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావుదన్నారు. తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా మహనీయుడు పార్టీలో అవకాశం ఇచ్చారన్నారు. నేడు ఎన్నో పార్టీలలో పదవులు అనుభవిస్తున్న రాజకీయ నాయకులకు ఎన్టీ రామారావు రాజకీయ అవకాశాన్ని కల్పించారని, నేడు వారే ఎన్టీ రామారావు తిడుతుంటే బాధగా ఉందన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయమన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, చౌదరి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతినేని వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కె.వి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు చిట్టిబాబు,మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, పర్వతనేని ప్రసాద్, భోగి సత్యం, చలమల శ్రీను, పారుపల్లి భద్రం, కృష్ణమూర్తి, నాయుడు వీరస్వామి, సుబ్బారావు, ఆళ్ల జంగం, మోహన్, బంధం శ్రీను, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట లో కమ్మేసిన మంచు వర్షం

**దమ్మపేట రూరల్ జనవరి 18 ప్రభాతవార్త:** దమ్మపేటలో మంచు వర్షం 10 గంటల వరకు గ్రామాన్ని కమ్మేసింది. జమ్మూ కాశ్మీర్లో లాగా మంచు చినుకులు పడడంతో చెట్లపై మంచు పువ్వులు కావాయే అన్నంతగా చూపురులను కట్టిపడే శాయి. వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడ్డారు.



## పేటలో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి శ్రేణులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఔన్నత్యానికి, పేదల ప్రజల కోసం ఎన్‌టిఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కట్రం స్వామిదొర, మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీను, ఉదయ్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన

### ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు..

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

*వైరా టౌన్ జనవరి 18 (ప్రభాతవార్త)*

ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు.వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్,టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు..వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్,ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారుఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో, సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. .

ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది.ఈ సందర్భంగా కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ష్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*వైరా టౌన్ జనవరి 18 (ప్రభతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన ఎన్టీఆర్ . విగ్రహానికి.పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ వైరా టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈరోజు ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ మాజీ ఇన్చార్జి చెరుకూరు చలపతి. మండల కార్యదర్శి గాలి రామకృష్ణ మరియు వైరా పట్టణ కార్యదర్శి గుడ్ల నాగేశ్వరావు,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వర్, మందడపు మసూదన్ రావు, పట్టణ అధ్యక్షుడు పమ్మి అర్జున్ రావు, ఎస్సీ సెల్ నాయకుడు తమ్మి సతీష్, మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రదీప్ చావ కాంతారావు, బీసీ సెల్ నాయకుడు కోటి దాసు, మహిళా నాయకులు తోటకూర భారతి కొండబోలు లింగమ్మ,చావ రాణి.కట్టా నరసింహారావు, మండల ఉపాధ్యక్షులు రుద్రాక్షల ఉదయ్ కుమార్ తెలుగు యువత మండల అధ్యక్షుడు పత్తిపాటి సురేష్ పాల్గొన్నారు మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన . తెలుగుదేశం పార్టీ రైతుల కోసం మరియు మహిళా హక్కుల కోసం పోరాడిన ఏకైక. పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పార్టీ నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులర్పించారు..



# తల్లాడలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. తల్లాడలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, సరికొండ శ్రీనివాసరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దూపాటి భద్రరాజు, కొమ్మినేని రామయ్య, నాసగోని సురేష్, నున్నా రామారావు, కూచిపూడి వెంకటి, మల్లారెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మండేపూడి లక్ష్మయ్య, కొమ్మినేని రాము, పెద్దబ్బాయ్, రావూరి రవి ప్రసాద్, కొమ్మినేని సత్యనారాయణలు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. బిల్లుపాడులో జరిగిన కార్యక్రమంలో జక్కంపూడి చంద్రశేఖర్, నారపోగు ప్రసాద్, వేముల గోవిందు, జక్కంపూడి రమేష్, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జయకర్‌బాబు మరణంతో తల్లాడలో విషాదం

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పదవీ విరమణ పొందిన ఆర్ఎస్‌హెచ్‌హెచ్ జయకర్‌బాబు మరణంతో తల్లాడలో విషాదం అలుముకుంది. 2010 నుండి 3 సంవత్సరాల పాటు తల్లాడ ఎఎస్సైగా విధులు నిర్వర్తించి, పదోన్నతిపై ఖమ్మం బదిలీ అయి పదవీ విరమణ పొందారు. ఎఎస్సైగా తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసి స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా ఉండటంతోపాటు కేసుల విషయంలో ముక్కుసూటిగా వ్యవహరించే వారు. అప్పట్లో పోలీస్‌లంటే రాజకీయ నాయకులకు భయం ఉండేది. దానికి భిన్నంగా జయకర్‌బాబు సామాన్య ప్రజలతో పాటు నాయకులతో కూడా ఆప్యాయంగా ఉండే వారు. ఆయన మరణ వార్త తెలియగానే అతని మిత్రులు విషాదంలో మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఎఎస్సై ఎస్సీ ప్రతాప్‌రెడ్డి, ఎండి. హకీం, జర్నలిస్ట్ ఎండి. బహుదూర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.






# సీఎం రేవంత్ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన రెండో వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత

*వైరా టౌన్ జనవరి 18 (ప్రభాతవార్త)*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో కాంగ్రెస్ నాయకులు బత్తుల గీతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వార్డులోని వందలాది మంది కార్యకర్తలు ప్రైవేట్ బస్సులో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డులోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వెళ్లారు.

# బాధిత కుటుంబానికి రూ. 25 వేలు ఆర్థిక సహాయం

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

గొల్లగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గొల్లమందల శ్రీనివాసరావు కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు దుండేటి వెంకట కృష్ణారెడ్డి




రూ. 25 వేలు అందజేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుండేటి వీరారెడ్డి ఆదేశాల మేరకు తమ వంతు కర్తవ్యంగా మృతుడి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీరెడ్డి ముత్తారెడ్డి, రాజేశ్వరి, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, గొల్లమందల దేవా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర

*కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*

తెలుగు ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ము ఖ్యమంత్రి నందమూరి తారక రామారా వు చెరగని ముద్ర వేసుకున్నారని టిడిపి మండల అధ్యక్షులు పుచ్చకాయల సత్య నారాయణ,రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కా ర్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మండల నాయకులు అజ్మీర హరి నాయక్, జిల్లా నాయకులు కర్నాటి అశ్విని కుమార్, నాగార్జున శ్రీనివాసరావు, నల్లమోతు స త్యనారాయణ, పెమ్మసాని హరీష్ అన్నా రు.ఎన్టీఆర్ 30వ,వర్ధంతి వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో కామేపల్లి మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.వే డుకలను పురస్కరించుకొని కామేపల్లి, తాళ్లగూడెం, జాస్తిపల్లి గ్రామాల్లో అన్న దానం కార్యక్రమాలు నిర్వహించారు. సాతానిగూడెం,మద్దులపల్లి,కొత్త లింగా ల, ఊట్కూరు గ్రామాల్లో పులిహోర ప్యాకె ట్లు పంపిణీ చేశారు.ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు ప్రజలకు చేసిన చారిత్రాత్మక సేవ లను కొనియాడారు.ఘనంగా నిర్వహిం చిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్,నాయకులు అజ్మీర శ్రీను,అజ్మీర బికారి, అజ్మీర శంకర్, కొమ్మినేని సత్యనారాయణ, చిప్పలపల్లి పుల్లయ్య,మొండ్రు పుల్లయ్య, మేదర శ్రీనివాస్, జల్లి రాములు,మల్లెంపాటి ల హరిన్,దేవుండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**సత్తుపల్లి జనవరి 18 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు 30 వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినుకొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. పట్టణప్రధాన రహదారి పక్కన ఉన్న ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి తెలుగు తమ్ముళ్లు పూలమాలలు వేసి ఎన్టీఆర్ అమర్హై ఎన్టీఆర్ జిందాబాద్ అనే నినాదాలు చేశారు. ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలు ప్రజలకోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఏ ఆశయసాధన కోసం అయితే పార్టీ ఏర్పాటు చేశారు ఆ ఆశయాలు నెరవేరటానికి మనం అంతా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నెని రాంప్రసాద్, ఆ పార్టీ నాయకులు ఫోట్రు రామారావు, తిమ్మడి రాంబాబు నెల్లూరు మోహన్ రాచర్ల చంద్రశేఖర్ ,మోహన్ రావు, కొంగల చెన్నకేశవ, ఉండవల్లి శ్రీకాంత్, ద్రోణవల్లి రఘు ,తెలుగు మహిళా నాయకురాలు పోట్రు సరస్వతి, పలగాని రమ్య, తదితరులు హాజరయ్యారు.

### - బేతుపల్లిలో ఎన్టీఆర్ వేడుకలు...

మండల పరిధిలోని బేతపల్లి గ్రామంలో సర్పంచ్ దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారి వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహానికి సర్పంచ్ దొడ్డ అమ్ములు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఆనాడుఎన్టీ రామారావు ప్రజలకు చేసిన పనులు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగానిలిచిపోయాయని అమ్ములు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కోటేశ్వరరావు, దేవరపల్లి ప్రవీణ్, దొడ్డ కిషోర్, ధారావత్ నాగరాజు, కొంగర రమేష్, సిద్ధబోయిన సత్యనారాయణ, మట్టశివ, ఆలిక సాంబశివరావు, వెంపటి సతీష్, మాద్రు జనార్ధన్, తదితరులు హాజరయ్యారు.



# ఖమ్మం మీటింగ్‌కి తరలి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు...

**సత్తుపల్లి జనవరి 18 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఆదివారం జరుగుతున్న మునిసిపాలిటీ మీటింగ్ సమావేశానికి సత్తుపల్లి, ఏం సూరు మండలాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. సత్తుపల్లి మదర్ తెరిసా టెక్నో స్కూల్ చైర్మన్ రాధిక నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల చేతుల మీదుగా కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులకు స్నాక్స్ , బిస్కెట్స్ లను అందజేశారు. సమావేశానికి సత్తుపల్లి మున్సిపాలిటీ లోనివార్డులు వారీగా నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ నాయుడు



వెంకటేశ్వరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శివ వేణు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, కమల్ పాషా , పింగళి శామ్యూల్ , మానుకోట ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు తరలి వెళ్ళిన ఏఐటీయుసీ నాయకులు...

**సత్తుపల్లి జనవరి 18 ప్రభాతవార్త :**

ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ పార్టీశతాబ్ది ఉత్సవాలకు ఆదివారం ఏఐటీయూసీ నాయకులు తరలి వెళ్లారు. సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల భారీ ఊరేగింపులో , బహిరంగ సభలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ , సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య , జీ నరసింహారావు , రవీందర్, మధు కృష్ణ, బి. సుధాకర్ , ఉపేంద్ర చారి, వీరన్న, నాగేశ్వరరావు, ప్రేమ్ కుమార్, కంచు శీను,



డిడినరసింహారావు. కృష్ణ, కాగితం వెంకటేశ్వర్లు, శ్రావణ్, అప్పారావు, బొంతు శీను, రామకృష్ణ, బద్రు, రాంబాబు నాయకులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేళ్ల సభకు భారీగా వెళ్ళిన సిపిఐ శ్రేణులు....

### - సత్తుపల్లి నుండి వేలాది మందిని తరలించిన సిపిఐ నాయకులు..

### - సభ జయ ప్రదం చేసిన అందరికీఅభినందనలు: దండు...

సత్తుపల్లి జనవరి 18 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏళ్ల ఉత్సవ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండివేలాదిమంది నీతరలించడం జరిగిందని ఇట్టి సభకు హాజరైన కమ్యూనిస్టు పార్టీ నాయకులు సభ్యులు సానుభూతిపరులు ప్రజా సంఘాల నాయకులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆదివారం తెలిపారు. సత్తుపల్లి వేంసూరు పెనుబల్లి కల్లూరు తల్లాడ మండలాల నుండి సుమారు 20 బస్సులు ఆటోలు టాటా మ్యాజిక్ ద్వారా ప్రజలను తరలించినట్టు దండు ఆదినారాయణ తెలిపారు .ఈ సభకు నియోజవర్గ నాయకులు అందరూ శ్రమించి ఈ బహిరంగ సభను జయప్రదం చేశారని సత్తుపల్లి మండల కార్యదర్శి యోబు పట్టణ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ పట్టణ కార్యదర్శి నిమ్మటూరిరామకృష్ణ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి వేంసూర్ మండల కార్యదర్శి రామలక్ష్మి ్ర సింగ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సముద్రాల సుధాకర్, దార భీమయ్య ,నరసింహారావు నరసింహారావు, చారి వెంకటేశ్వర్లు ,పెనుబల్లి మండల కార్యదర్శి సుధాకర్, కల్లూరు సిపిఐ నాయకులు వేమ రాంబాబు మండల కార్యదర్శి దయాకర్ తదితరులు కృషి చేశారు.తల్లాడ నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు శ్రావణ్ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ రైతు సంఘం




నాయకులు నల్లమోతు నరసింహారావు వెంకటేశ్వర్లు పలువురు సత్తుపల్లి మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ నాయకులు వేంసూరు మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ నాయక బహిరంగ సభకు సమకూర్చిన బస్సులు స్పాన్సర్ చేసిన స్కూల్ యాజమాన్యానికి దండు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ డి రాజా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఉపన్యాసం ప్రజాస్వామ్య పోరాటాలకు ఊపునిచ్చే విధంగా ఉందని రానున్న కాలంలో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాద రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటంనిర్వహించుకున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు.




# సత్తుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు...



### - హాజరైన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లిజనవరి 18 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీ రామారావు 30 వర్ధంతి వేడుకలో సత్తుపల్లిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా స్వర్గీయ ఎన్టి రామారావు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు నేటికీ పేద ప్రజల్లో స్థిర స్థాయి గా నిలిచిపోయాయని, ఆయన ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా పని చేయాలనిఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి , గాదె చెన్నారావు, కిలారు వెంకటేశ్వరావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల పాషా, పింగళి శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**వేంసూర్, జనవరి 18,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని



పురస్కరించుకుని మండల కేంద్రమైన వేంసూరులో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేంసూరులోని వృద్ధుల శరణాలయంలో పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. లింగపాలెం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని అడసర్లపాడు, కందుకూరు, మర్లపాడు, భరణిపాడు మిగిలిన గ్రామాల్లో కూడా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొంతు భాస్కరరావు, మోరంపూడి రవి, బండి సత్యనారాయణ రెడ్డి, జమలయ్య, పిల్లి. సుబ్బారావు, రామారావు, మోరంపూడి సుబ్బారావు, నాని, బొంతు విజయలక్ష్మి ్ర, బోలా, చంద్రశేఖర్, శోభన్, సత్యనారాయణ, గాదె రమేష్ తో పాటు ఎన్టీఆర్ అభిమానులు గొర్ల సంజీవరెడ్డి,వెల్ది జగనమోహనరావు, యర్రా సత్యం, గన్నెన్ని సురేష్, గొర్ల వెంకటప్పా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పెనుబల్లి, జనవరి 18, ప్రభాతవార్త :** పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన వీఎం. బంజర్ రింగ్ సెంటర్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్ కుమార్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ గౌస్, మల్లెల సతీష్, మరకాల చంటి, మరకాల వెంకీ, వర్ధబోయిన నాగేశ్వరరావు, చావల వెంకటేశ్వరావు, పరిగడుపు రాములు, జీజారపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నగారా ముంగిట.. హస్తం హవా!





## కాంగ్రెస్ గూటికి గుర్రాలపాడు నేత బుర్ర మహేష్

## కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి

## ఏదులాపురంలో మారుతున్న రాజకీయం

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పట్టు సాధించడమే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా పాలన పట్ల ఆకర్షితులై కీలక నేతలు వరుసగా హస్తం గూటికి చేరుతుండటంతో నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో జరిగిన చేరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### ఆపరేషన్ ఆకర్ష్.. మున్సిపల్ ఎన్నికలే టార్గెట్!

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మంత్రి పొంగులేటి వ్యూహరచన చేస్తున్నారు. ఇందులో భాగంగా గుర్రాలపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కీలక నేత బుర్ర మహేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో పట్టున్న నేతలు పార్టీలోకి రావడం మున్సిపల్ పోరులో కాంగ్రెస్ విజయావకాశాలను మరింత మెరుగుపరుస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### కలిసికట్టుగా విజయ తీరాలకు..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లబ్ధిని ప్రతి గడపకూ చేరవేసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బొల్లం వెంకన్న, కొర్ని సీతారాములు, సురేష్ నాయక్, అశోక్ నాయక్, తీగల శివ, దుంపల నాగరాజు, దొడ్డా వినోద్, బొబ్బల రాంబాబు, బొబ్బాల చెన్నయ్య, బుర్రా గోపి, దోడ్డా నాగరాజు, మద్దినాల గోపి, దుంపల బిక్షం, బొబ్బాల సురేష్, బొబ్బాల సాయి, దొడ్డా గోపి, కోట్టె దిలీప్, పుల్లగిరి వెంకటేశ్వర్లు, సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభలో.. టీడీపీ జెండాలు..

### బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని టీడీపీ శ్రేణులుకు సీఎం పిలుపు..

**___మ్మం రూరల్, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో ఆదివారం సీఎం సభ ఘనంగా నిర్వహంచారు. ఈ సభకు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచచి భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. అంతే కాకుండా సీఎం సభకు టీడీపీ శ్రేణులు కూడా భారీ టీడీపీ జెండాలతో సీఎం సభలో ప్రత్యేక ఆకర్షనగా నిలిచారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం మొదలు పెట్టడంతో ఒక్కసారిగా టీడీపీ అభిమూనులు జెండాలను పైకి ఎగరవేశారు. దీంతో వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని టీడీపీ శ్రేణులుకు సీఎం పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సభలో టీడీపీ శ్రేణులు జెండాలతో సభలో నినాదాలు చేశారు. జై టీడీపీ.. జై రేవంత్ అంటూ నినాదాలు చేశారు. సీఎం ప్రసంగం మొదలు పెట్టిన మొదలు పూర్తయ్యే వరకు వారు నినాదాలు చేశారు. టీడీపీ కార్యకర్తలను చూసిన సీఎం వారికి అభివాదం చేశారు. ఆయన ప్రసంగం మధ్యలో టీడీపీ సీఎం చంద్రబాబును హైద్రాబాద్ కు రాకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డకున్నారని వారిని తరిమికొట్టే బాధ్యత టీడీపీ తమ్ముళ్లే తీసుకోవాలని వారికి సూచించారు. గ్రామాల్లో బీఆర్ఎస్‌ను బొందపెట్టే బాధ్యత టీడీపీ తమ్ముళ్లే తీసుకోవాలని ఆసక్తికరమైన వాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా నినాదాలు మార్మోగాయి. ఏదీఏమైనా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ సభ నిర్వహించడం సభలో టీడీపీ శ్రేణులు జెండాలతో స్వాగతం పలకడంతో కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశంగా మారే అవకాశం ఉంది.



# ఖమ్మంపై ఎగసిపడిన ఎర్రకెరటం ఎర్ర సముద్రాన్ని తలపించిన భారీ ర్యాలీ

### నాయబజార్ నుంచి సభస్థలివరకు కథం తొక్కిన కామ్రేడ్స్

### ఆకట్టుకున్న కోలాటాలు, కామ్రేడ్స్ నృత్యాలు, డీజే పాటలు

*ఖమ్మం రూరల్, ప్రభాత వార్త*

ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన (భారతకమ్యూనిస్టు పార్టీ) సి.పి.ఐ వందేళ్ల ఉత్సవానికి ఎర్ర సైన్యం తరలివచ్చింది. నాయబజార్ కళాశాల నుంచి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీను, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, బోసు, కలివేని శంకర్, ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ అరుణవర్ణాన్ని పులుముకుంది. ఇందులో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని కొన్ని రాష్ట్రాలతో పాటు పాలేరునియోజకవర్గానికి చెందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ఎర్ర చీరలు, కామ్రేడ్స్ ఎర్ర చొక్కాలను ధరించి, ఎర్రజెండాలను పట్టుకొని కథం తొక్కారు. ఇక్కడ నుంచి సాగిన ర్యాలీ ఎస్.ఆర్.బి.జె.ఎన్.ఆర్ గ్రౌండ్లో లోని సభ స్థలివరకు పాదయాత్రగా సాగింది. ఆద్యంతం ర్యాలీ జై సిపిఐ లాంగ్ లీవ్... లాంగ్ లీవ్ అంటూ నినాదాలతో రహదారి హోరెత్తింది. భారీగా తరలివచ్చిన ర్యాలీతో పులుముకున్న అరుణవర్గం సాక్షి గా ఎర్ర సముద్రాన్ని తలపించింది. అలాగే వరంగల్ క్రాస్రోడ్డు నుంచి పెద్ద ఎత్తున్న ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీఓటు ఆక్సిజన్ పేవర్ బ్లాస్ట్ ద్వారా ఎరుపుమయం చేశారు. ఈ నేపథ్యంలో డీజే పాటలు, కోలాటాల నడుమ కామ్రేడ్స్ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే సముద్రాన్ని తలపించేలా తరలివస్తున్న ర్యాలీని బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాదారులు, రోడ్లపై ఉన్నవారు, నివాసితులు తమ సెల్ఫోన్లలో ఫోటోలు తీసుకున్నారు. దిక్కులు పిక్కెటిల్లేలా సాగిన ప్రదర్శనతో కమ్యూనిస్టులు తమ బలాన్ని చాటుకున్నారనే చెప్పాలి. ఖమ్మం రూరల్ నుంచి పదివేలు...చరిత్రలో నిలిచిపోనున్న వేడుకకు ఖమ్మం రూరల్ మండలం నుంచి పదివేల మంది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామాలు ఫ్లెక్సీలు, తోరణాలు, కామ్రేడ్స్ ధరించిన ఎర్ర చీరలు చొక్కాలతో ఎరుపెక్కాయి. ద్విచక్ర వాహనాలకు కట్టుకున్న ఎర్రజెండాలతో పురవీధులన్నీ ఎర్ర శోభను సంతరించుకున్నాయి. సిపిఐ మండల పార్టీ తో పాటు ఆయా శాఖల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.










# తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*

తెలుగు ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం



నేలకొండపల్లి, బోదులుబండ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటంకు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, బోదులబండ గ్రామ సర్పంచ్ కట్టెకోల నాగార్జున, నేలకొండపల్లి టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు అక్కినేని నాగేశ్వరావు, కార్యదర్శి వీసం శ్రీనివాసరావు, టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామరావు, పావులూరి వెంకటేశ్వరావు, కొర్లకుంట కిరణ్, నూతక్కి ప్రసాద్, చౌడం వెంకటేశ్వరావు, తలశీల రాధాకృష్ణ, బోదులబండ గ్రామ టిడిపి శాఖ అధ్యక్షులు ఎర్ర రవీందర్, కార్యదర్శి వీరబాబు, తాటికొండ నాగేశ్వరావు, గుండు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీని బలోపేతం చేయండి

### బిజెపి జిల్లా నాయకులు జ్వాలా నరసింహారావు పిలుపు

*నేలకొండపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:*

గ్రామ స్థాయి నుండి బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు, మండల ప్రభారి జ్వాలా నరసింహారావు పిలుపు నిచ్చారు. బిజెపి పార్టీ నిర్మాణం పై పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలని ఆయన చెప్పారు.ఆదివారం నేలకొండపల్లి నందు మండల భారతీయ జనతా పార్టీ పదాధికారుల సమావేశం మండల బీజేపీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిజ్వాలా నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీకి అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న మండలం నేలకొండపల్లి అని ఆయన చెప్పారు. బిజెపి పార్టీ నిర్మాణం కోసం మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ నాయకత్వాన రానున్న రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో పార్టీ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త తీసుకువెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. అవగాహన లేకుండా కొన్ని రాజకీయ పార్టీలు ఉపాధి హామీ పథకంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రతి బిజెపి కార్యకర్త దానిని తిప్పి కొట్టాలని ఆయన చెప్పారు. తెలంగాణలో రానున్న రోజుల్లో డబల్ ఇంజన్ సర్కార్ రానున్నదని అన్నారు. అంతేకాకుండా యువకులు పెద్ద ఎత్తున నేలకొండపల్లి మండలంలో బిజెపి పార్టీ వైపు మోగ్గు చూపుతున్నారని చెప్పారు. స్థానిక జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల నాయకులు గేల్లా చక్రపాణి సయ్యద్ మోహినుద్దీన్, సురేష్ ,కందరబోయిన వెంకటరమణ, కొండ హర్షవర్ధన్ ,బానోత్ శ్రీనివాసరావు, జోగుపర్తి నారాయణరావు, కొదమగుండ్ల స్వామిదాస్, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, పిట్టల సూరిబాబు, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.



# ముగ్ధ మనోహరం గోదావరి నది హారతి కార్యం

## నిత్యం కోటి తీర్థాలు కలిసి నదిలో ప్రవహిస్తాయ్

## జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



భద్రాచలం ప్రభాతవార్త

శ్రీరామచంద్రమూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు



తెలియజేస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఆదివారం రాత్రి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం గోదావరి నది తీరంలో గోదావరి మాత నది హారతి ప్రాచుర్యాన్ని వేద పండితులు ఉచ్చరిస్తూ జరిపిన నదిహారతి కార్యక్రమంలో భక్తులతో పాటు ఆయన పాల్గొని కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని ఆయన అన్నారు. ఖిసూక్తిఖి అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీయ కుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని, రామాయణ కాలంలో అరణ్య వాసానికి వచ్చిన సందర్భంలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని వేద పండితులు పేర్కొన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, మన జీవనానికి తోడ్పడే ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టత అని అన్నారు. అనంతరం అర్చక స్వాములు వేద మంత్రాల ఉచ్చారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భంగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా "రామ లక్ష్మణ జానకి జైబోలో హనుమాన్ కి జై" అనే జయ జయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావం తో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి భక్తులు మైమరిచిపోయారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, దేవస్థానం రవీందర్, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్ మరియు అధికారులు, అర్చక స్వాములు భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

# నేడు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పర్యటన

## అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు

## మధిరలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభం

మధిర జనవరి 18 ప్రభాతవార్త



మధిర శాసన సభ్యులు పిటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమ వారం మధిర నియోజకవర్గంలో పర్యటించ ను న్నారు. 35. 34 కోట్ల అంచనాలతో చే వ ట్ట న ు న్న వందనం కోడుమూరు సెకండ్ ఫేస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు భూమి పూజ చేయమన్నారు. రూ. 3.50 కోట్ల అంచనా చేపట్టనున్న ఆర్ఎంపీ రహదారి నిర్మాణానికి, వందనం ఎస్సీ కాలనీలో 1.85 కోట్ల తో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయనున్నారు. అనంతరం బోనకల్ లో మోడల్ సోలార్ విద్యుత్ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడ ప్రజలతో మాట్లాడుతారు. అనంతరం మధిర పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రి భవనాన్ని ప్రారంభిస్తారు. రెడ్డి గార్డెన్స్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళ 402 సంఘాలకు వడ్డీరేని రుణాలు సంబంధించి చెక్కులను అందజేస్తారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడతారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయ వర్గాలు వివరాలు వెల్లడించాయి.

# ఖమ్మంపై ఎగసిపడిన ఎర్రకెరటం

## ఎర్ర సముద్రాన్ని తలపించిన భారీ ర్యాలీ

## నయాబజార్ నుంచి సభస్థలివరకు కథం తొక్కిన కామ్రేడ్స్

## ఆకట్టుకున్న కోలాటాలు, కామ్రేడ్స్ నృత్యాలు, డీజే పాటలు




ఖమ్మం రూరల్, ప్రభాతవార్త

ఖమ్మం నగరంలో ఆదివారం నిర్వహించిన (భారతకమ్యూనిస్టు పార్టీ) సి.పి.ఐ వందేళ్ల ఉత్సవానికి ఎర్ర సైన్యం తరలివచ్చింది. నాయబజార్ కళాశాల నుంచి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీను, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్, బోసు, కలివేని శంకర్, ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ అరుణవర్ణాన్ని పులుముకుంది. ఇందులో తెలంగాణ, ఆంద్రప్రదేశ్లోని కొన్ని రాష్ట్రాలతో పాటు పాలేరునియోజకవర్గానికి చెందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మహిళలు ఎర్ర చీరలు, కామ్రేడ్స్ ఎర్ర చొక్కాలను ధరించి, ఎర్రజెండాలను పట్టుకొని కథం తొక్కారు. ఇక్కడ నుంచి సాగిన ర్యాలీ ఎస్.ఆర్.బి.జె.ఎన్.ఆర్ గ్రౌండ్లో లోని సభ స్థలివరకు పాదయాత్రగా సాగింది. ఆద్యంతం ర్యాలీ జై సిపిఐ లాంగ్ లీవ్... లాంగ్ లీవ్ అంటూ నినాదాలతో రహదారి హోరెత్తింది. భారీగా తరలివచ్చిన ర్యాలీతో పులుముకున్న అరుణవర్గం సాక్షి గా ఎర్ర సముద్రాన్ని తలపించింది. అలాగే వరంగల్ క్రాస్రోడ్డు నుంచి పెద్ద ఎత్తున్న ద్విచక్రవాహనాలపై భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీఓటు ఆక్సీజన్ పేవర్ బ్లాస్ట్ ద్వారా ఎరుపుమయం చేశారు. ఈ నేపథ్యంలో డీజే పాటలు, కోలాటాల నడుమ కామ్రేడ్స్ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే సముద్రాన్ని తలపించేలా తరలివస్తున్న ర్యాలీని బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాదారులు, రోడ్లపై ఉన్నవారు, నివాసితులు తమ సెల్ఫోన్లలో ఫోటోలు తీసుకున్నారు. దిక్కులు పిక్కటిల్లేలా సాగిన ప్రదర్శనతో కమ్యూనిస్టులు తమ బలాన్ని చాటుకున్నారనే చెప్పాలి.ఖమ్మం రూరల్ నుంచి పదివేలు...చరిత్రలో నిలిచిపోనున్న వేడుకకు ఖమ్మం రూరల్ మండలం నుంచి పదివేల మంది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామాలు ఫ్లెక్సీలు, తోరణాలు, కామ్రేడ్స్ ధరించిన ఎర్ర చీరలు చొక్కాలతో ఎరుపెక్కాయి. ద్విచక్ర వాహనాలకు కట్టుకున్న ఎర్రజెండాలతో పురవీధులన్నీ ఎర్ర శోభను సంతరించుకున్నాయి. సిపిఐ మండల పార్టీ తో పాటు ఆయా శాఖల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.



# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

పాల్వంచ టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం జగన్నాధపురం లో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాగింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుంటే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు, తమను చల్లంగా చూడాలని వేరుకుంటూ బోనాలు సమర్పించినారు సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కలను చెల్లించుకొని అమ్మవారిని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ చేసారు. ఆలయ ఈవో అంజనీకుమారి, ఆలయ ధర్మకర్తలు మండలి సభ్యులు చెవుగాని పాపారావు పర్యవేక్షి ంచివారు.

# చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు...

## 12 మందిపై కేసులు నమోదు

## తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్

కొత్తగూడెం, జనవరి 18 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని హెచ్చరించారు. అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.